


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 06, డిసెంబర్ 2025 16 పేజీలు


# సిఎం సభ.. సక్సెస్

**నర్సంపేట,డిసెంబర్5,ప్రభాతవార్త :** ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో నిర్వహించిన సభ విజయవంతంగా ముగిసింది. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుకున్న దానికంటే అంచనాలకు మించి జనం హాజరైయ్యారు. ఈ సభలో ముందు గా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేశారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ఆరు గ్యారేంటీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. అభివృద్దిలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని నిస్వార్ధంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దొంతి మాధవరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మాధవన్న తనను అడగకుండానే అన్ని అడుగుతున్నాడని అన్నారు. ఒకింత రిక్వెస్ట్ చేసినట్టే చేసి నిధులు, ఇల్లు కావలంటూ ఆర్డర్ కూడా వేశాడని అనడం తో సభ గొల్లున నవ్వింది.మాధవన్న తన వ్యక్తిగత లాభపేక్షకు కాకుండా నిరుపేదలకు మరో 3వేల ఇందిరమ్మ ఇల్లు అడగడని అన్నారు.ఇందుకు ముఖ్యమంత్రి వెంటనే తన కోటా నుంచి 3500 ఇందిరమ్మ ఇల్లు జారీ చేస్తున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ నుంచి పొంగులేటికి ఆదేశాలు జారీ చేశారు.

## అంచనాలకు మించి పోటెత్తిన జనం
## నర్సంపేటకు ముఖ్యమంత్రి వరాల జల్లు
## మాధవరెడ్డిని పొగడ్తలతో ముంచిన సీఎం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటకు రూ.1000కోట్ల నిధులు మంజూరు చేశారని ఇందులో రూపాయలు 600కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశారన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200కోట్లు, మెడికల్ కళాశాలను పూర్తి చేయడానికి రూ.150కోట్లు మంజూరు చేశారని ఇదే కళాశాలకు అదనంగా రూ.12కోట్లు అవసరం ఉందని అన్నారు.నర్సింగ్ కళాశాల నిర్మాణానికి రూ.26కోట్లు,మున్సిపాలిటీ అభివృద్దికి రూ.25కోట్లు కావాలన్నారు. 70వేల జనాభా

2 లో..





2 లో..

# ఏసీబీకి పట్టుబడ్డ ఆడిషనల్ కలెక్టర్

హన్మకొండ బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగిన ఏసీబీ దాడుల్లో ముగ్గురిని అధికారులు రెడ్‌హ్యాండెడ్గా అదుపులోకి తీసుకున్నారు. పాఠశాల అనుమతులకు సంబంధించి రూపాయలు ఒక లక్ష లంచం డిమాండ్ చేసి, అందులో అరవై వేలు తీసుకుంటున్న సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి (డిఈఓ ఇన్చార్జిగా కూడా పనిచేస్తున్నారు) ను వారి అదనపు కలెక్టర్ కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసులో విద్యాశాఖకు చెందిన ఇద్దరు సిబ్బంది గౌస్, మనోజ్ ను కూడా ఏసీబీ అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ముగ్గురినీ ఏసీబీ అధికారులు కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో విచారిస్తున్నారు.



2 లో..

# ఎన్నికలు నిష్పాక్షికంగా జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటరు లిస్ట్‌లో ఉన్నవారు మాత్రమే ఓటు వేసేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.మొదటివిడత పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా స్టేజ్ 2 ఆర్వోలకు శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణమీద శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ఓటు రాకుండా ఓటరు వచ్చినప్పుడు వారి ఓటర్ గుర్తింపు కార్డును నిశితంగా పరిశీలించి ఓటరు జాబితాతో సరి పోల్చుకున్నాకనే తదుపరి ప్రక్రియకి

# సమిష్టి కృషితో అధికోత్పత్తి సాధించాలి

## మణుగూరు ఏరియా లో పర్యటించిన డైరెక్టర్ (పీ పీ) కొప్పుల వెంకటేశ్వర్లు



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (పీపి) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో అయన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి కేసిహెచ్ లో బెల్ట్ లోడింగ్ సిస్టమ్ ప్రక్రియను, అలాగే పీకే ఓసీ2, పీకే ఓసి4, మణుగూరు ఓసిలను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. తొ లుత మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్ర భాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 202526 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 202526 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 76 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలన్నారు.

మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తికి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం(సర్వే) ఎన్. రాఘవేంద్ర రావు , ఎస్ వో టూ జిఎం బి. శ్రీనివాస చారి , ప్రాజెక్ట్ అధికారి పీకేఓసి ఎం. శ్రీరమేశ్, డిజిఎం (కేసిహెచ్ పి) ఆర్ ఎస్ గౌడే , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్ర రావు, మేనేజర్ పీకేఓసి2 సురేశ్ కుమార్, మేనేజర్ ఓసీ4 శ్రీ రమణ రెడ్డి , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు , ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్ , ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీ కె. శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్ మైదానము నందు వార్షిక కవాతు ప్రదర్శన

లక్ష్మీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 5



**ప్రభాతవార్త:** మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్ లో శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా బెటాలియన్ హెడ్ క్వార్టర్ మైదానములో బెటాలియన్ పోలీసు సిబ్బందిచే కవాతు(పరేడ్) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి హాజరై పరేడ్ను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ... పోలీసు సిబ్బంది నైపుణ్యం, క్రమశిక్షణ, ప్రజా సేవలో పరిపూర్ణత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే అధికారులు , సిబ్బంది తమ తమ విధులలో, భద్రతాపరమైన కార్యకలాపాల్లో మరింత బాధ్యతతో, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని సూచించారు. పరేడ్ అనంతరం పోలీసు సిబ్బంది యొక్క కిట్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి బెటాలియన్ ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీసు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# బాబ్బాబు.. ఈసారి ఊరుకోరాదే...!!



## పోటీదారులకు బుజ్జగింపు.. గెలుపు కోసం యత్నాలు

**ఏన్కూరు,డిసెంబర్ 05, ప్రభాతవార్త :** బాబ్బాబు..ఈసారి జర ఊరుకోరాదే.. నీవు ఊరుకుంటే.. నేను గెలుసుడు.. ఈజీ అయితదే.. ఎంత ఖర్చైనా..నేను పెట్టుకుంటా.. నీ దగ్గర అంత డబ్బులు లేవు కదా..ఈసారి నాకు వదిలిపెట్టు..నిన్ను మర్చిపోను..ఎలాగైనా మనోడే గెలవాలి..అవతలి వాళ్లను బుజ్జగించుకో..బ్రతిలాడో..పోటీ నుండి వినిమిం ప చేస్తాను.ఎన్నికలు జరిగే గ్రామాలలో ఇలాంటి ముచ్చట్లే వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల గ్రామపంచాయతీ సర్పంచ్..వార్డు సభ్యుల కోసం జరుగుతు న్న ఎన్నికలలో పోటీదారుల మధ్య కొన్నిచోట్ల నువ్వా..నేనా అనే పరిస్థితి ఉండగా..మరి కొన్ని ప్రాంతాల్లో పోటీ చేసే వాళ్ల కోసం వెతుకులాడాల్సిన ప రిస్థితి ఉంది.నామినేషన్ గడువు ముగియడంతో.. ఇప్పటికే నామినేషన్లు వే సినవారు తమకు పోటీగా నామినేషన్లు ఎవరు వేస్తున్నారు. నామినేషన్ వేసి న వ్యక్తి తమకు నిజమైన పోటీదారుడా..అతని వల్ల తమ గెలుపుకు ఎలాం టి ప్రభావం ఉంటుంది అనే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు.నా మినేషన్ వేసిన వాళ్లలో గట్టి పోటీదారుడు ఉంటే ఎలాగైనా..అతడిని పోటీ నుండి విరమిం పజేయాలని కొంతమంది ప్రయత్నించగా..మరి కొంతమంది నేరుగా పోటీ దారుల వద్దకు వెళ్లి బ్రతిమిలాడో..బుజ్జగించి..నాకు ఇది జీవ న్మరణ సమస్య..ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వు..ఎంపీటీసీ ఎన్నికల్లో నిన్ను గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా అని ప్రమాణాలు చేస్తున్నారని తెలుస్తోంది.మరి కొన్ని గ్రామాలలో ఓడిపోయిన సరే నేను మాత్రం పోటీ నుం చి విరమిచ్చను అని కొంతమంది మంకు పట్టుకున్నారు..అలాంటి ఆ కులపె ద మనిషా..ఇతర పెద్ద మనుషుల్లో చెప్పినా కూడా ససేమేరా అంటున్నారు.ఓట్లు చీలిపోతాయి..మీ పట్టుదల వల్ల ఎదుటి వ్యక్తి గెలుస్తాడు అని చెప్పిన ప్పటికీ మంకు వీడడం లేదు.నీవు ఇప్పటివరకు పెట్టిన ఖర్చు ఇస్తాము..మ రోసారి అవకాశం వస్తే మేము దగ్గర ఉండి నిన్ను గెలిపిస్తామని..కొందరికి న చ్చ చెప్తున్నారు.ఇలా పోటీదారులు..పోటీదారులకు మద్దతు ఇస్తున్న పెద్ద మ నుషులు బిజీ బిజీగా ఉంటున్నారు.ఏది ఏమైనా నామినేషన్ గడువు ముగి యడంతో గ్రామాలలో ఎక్కడ చూసినా..ప్రజలు చర్చోప చర్చలు చేస్తూ కనబ డుతున్నారు.

# సీఎం సభ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి..)

కలిగిన నర్సంపేట పట్టణానికి రింగ్ రోడ్డు,అండర్ డ్రైనేజీకి నిధులు కావాలన్నారు. పాకాల సరస్సు కాల్వల అభివృద్ధికి రూ.140కోట్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా 133కేవీ సామర్థ్యం గల సబ్ స్టేషన్లు అవసరమన్నారు.పాకాల అభివృద్ధి కోసం రూ.1000కోట్లు కేటాయించాలన్నారు.ఈ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ,సీతక్క, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రాంచందర్ నాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్‌రాంరెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణరెడ్డి, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నియోజకవర్గ నాయకులు పడిదల నవీన్, డివిజన్‌లోని అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని, చెక్ పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. రేగళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు,ఎన్నికల అధికారులను నామినేషన్ ప్రక్రియ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్పోస్టును సందర్శించారు. అక్కడ వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, మరే ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్పోస్టుల వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు,లక్ష్మి మ్రదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చండి

## జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



యువతీ, యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి సూచించారు. జనవరి నెల 5 తారీకు నుండి 9 తారీఖు వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీస్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన కాకతీయ యూనివర్సిటీలో బి.పేడ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న క్రీడాకారుడు యాసం జంపన్న ఎంపికయ్యారు.ఇటీవల వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలలో 86 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం జిల్లాస్పోర్ట్స్ అథారిటీ అధికారి పరంధామ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన జంపన్న ను జిల్లా క్రీడాఅధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఆఫీస్ సిబ్బంది తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి


__నర్మెట, డిసెంబరు 5 ప్రభాతవార్త :__
స్థానిక సంస్థ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని డిడి ఈ ఏ ఆర్‌డిఓ



గోపిరామ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంతోపాటు మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించిన ఆయన మండల సమాచారం పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఏకగ్రీవ స్థానాలు పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతుల కల్పనపై ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, తహసిల్దార్ మొయిసిన్ ముస్తాబాద్ కు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీఓ వెంకట మల్లికార్జున్, డిటి కురికాల వేణు, కార్యదర్శి దామెర వంశి ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పల్లా పరామర్శ

__నర్మెట, డిసెంబరు 5 ప్రభాతవార్త :__
నర్మెట మండలకేంద్రానికి చెందిన ప్రజ్ఞాపూర్ రమేష్ కుమారుడు చందు



అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వరరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, నాయకులు ఎండి.గౌసు, నీరటి సుధాకర్, ప్రజ్ఞాపురం అంజయ్య, కనకయ్య, రాజేష్, రాకేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే సుపరిపాలన సాధ్యం

__నర్మెట, డిసెంబరు 5 ప్రభాతవార్త :__
ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని బిజెపితోనే దేశంలో సుపరిపాలన సాధ్యమవుతుందని జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా ఇన్చార్జి కట్టా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య అన్నారు. నర్మెట మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్



నాయకుడు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆనందాస్, నాగరాజు బిజెపిలో చేరగా ఆయనకు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా, మండలనాయకులు రంగు మురళి, అనిల్‌కుమార్, సిద్ధులు, ఆంజనేయులు, అవినాష్, కృష్ణమూర్తి, అశ్విని, రాజు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీకే భారీ ఎదురుదెబ్బ..

### కొలనపల్లి PACS చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి సహా పలువురు కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరిక..

__రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 5__
రాయపర్తి మండల రాజకీయాల్లో సంచలనాత్మక పరిణామం చోటుచేసుకుంది. కొలనపల్లి శితిదిళీ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ, అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వైస్



ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో వెంకట్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..వెంకట్ రెడ్డి చేరికతో పాటు గ్రామంలోని మరికొందరు ప్రముఖ నాయకులు కూడా బీఆర్ఎస్ పార్టీకే భారీ దెబ్బతీశారు. వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, గ్రామ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహేష్, గ్రామ పెద్దలు కొమ్ము కుమారస్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి హరీష్, వంటి నాయకులు కూడా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు..ఈ చేరికలతో రాయపర్తి మండల కాంగ్రెస్ శక్తివంతమవడంతోపాటు, స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం పడనుంది. గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్

## పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి....

### బిజెపి జిల్లా నేత నంబూరి....

__సత్తుపల్లి డిసెంబర్ 5 ప్రభాతవా__
ఈనెల 17వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచి వార్డ్ నెంబర్లను గెలిపించి గ్రామపంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని ఖమ్మం జిల్లా బిజెపి కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు ప్రజలను కోరారు.సత్తుపల్లి నియోజకవర్గం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ మెంబర్లు తప్పకుండా విజయం సాధిస్తారని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు జోష్యం చెప్పారు. శుక్రవారం సత్తుపల్లి మండలంలో రేచర్ల సర్పంచి అభ్యర్థిగా దేశి రెడ్డి సత్యవతి, గౌరు గూడెం సర్పంచ్ అభ్యర్థిగా టీ పూజిత, కిష్టాపురం సర్పంచ్ అభ్యర్థిగా జోగారావు, రేజర్ల సర్పంచ్ అభ్యర్థిగా దేశ్ రెడ్డి సత్యవతి, కిష్టారం సర్పంచ్ అభ్యర్థిగా టీ మధు నామినేషన్లు వేయడం జరిగింది అని ఆయన అన్నారు. సత్తుపల్లి మండలంలో ఐదుగురు సర్పంచి అభ్యర్థులుగా 12 వార్డులకు బిజెపి బలపరిచిన అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని, అలాగే కల్లూరు మండలం లో ఐదుగురు వేంసూరు మండలంలో ముగ్గురు సర్పంచి స్థానాలకు, పెనుబల్లి మండలంలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని గత ప్రభుత్వంగ్రామపంచాయతీలకు వచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించిందని తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడిందని అందుకు తగ్గట్టుగానే ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను ఎంతవరకు నెరవేర్చిందో ప్రజలు గమనిస్తున్నారని గ్రామ స్వరాజ్యం ఒక బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని నంబూరి తెలియజేశారు.

## ధర్మసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల జాబితా

__ధర్మసాగర్ డిసెంబర్ 5 ( ప్రభాతవార్త):__
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ధర్మసాగర్ మండల సర్పంచు అభ్యర్థుల జాబితాను ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. సోమదేవరపల్లి బీసీ జనరల్ దేవారి నరసయ్య ధర్మసాగర్ ఎస్ సి మహిళ మాచర్ల జ్యోతి ఎలుకుర్తి బిసి జనరల్ నరిశెట్టి సుధాకర్ నర్సింగరావు పల్లె బీసీ మహిళ యాద శోభ రాణి పెద్ద పెండ్యాల జనరల్ తోట నాగరాజు కరుణాపురం జనరల్ మహిళ రాజారపు సుజన ధర్మపురం జనరల్ మహిళ మునిగాల మమత మల్లక్పల్లి ఎస్సీ జనరల్ గిన్నారపు లత రాయగూడెం ఎస్సీ జనరల్ కలకొల్ల మహేష్ కాష గూడెం బీసీ జనరల్ సయ్యద్ సత్తార్ జానకిపురం జనరల్ భీమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి ఖతం పెల్లి ఎస్సీ జనరల్ గంగారపు బాలస్వామి కేశవ నగర్ జనరల్ మహిళ గంగారపు జయ సాయి పేట ఎస్సీ మహిళ సోంపల్లి లక్షి ్మ ముప్పారం బీసీ మహిళ గుంటి పెల్లి రేణుక నారాయణగిరి జనరల్ మహిళ పుట్ట రేణుక తాటికాయల జనరల్ మహిళ పెసరూ రాజేశ్వరి దేవనూరు జనరల్ రాజు గారి రఘు రాపాక పల్లె జనరల్ కందుకూరి సుధాకర్ పేర్కొన్నారు.





## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు

__రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 5__
రాయపర్తి మండలం పెరికెడు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తీగల సాయిలు మద్దతుగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి శనివారం విస్తృత పర్యటన నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలను ప్రత్యక్షంగా పలకరించిన ఎమ్మెల్యే , పార్టీ అభ్యర్థిని





అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు గట్టికల్ గ్రామ సర్పంచ్ చెవ్వకాశీనాథం హేమలత ముదిరాజ్. ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు.గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .. పెరికెడు గ్రామ అభివృద్ధే తమ ప్రాధాన్యత అని, రోడ్లు, తాగునీరు, నీటి పారుదల, విద్యుత్, మహిళల సంక్షేమం వంటి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేసే అభ్యర్థి తీగల సాయిలు సరైన నాయకుడు అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వం ఆయనదేనని ఆమె తెలిపారు..సాయిలు గారిని గెలిపించడం ద్వారా పెరికెడు గ్రామం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగుతుందని నొక్కిచెప్పిన ఎమ్మెల్యే గారు, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధింపజేయాలని ప్రజలను కోరారు..ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు, మహిళా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.



కాటారం వార్త

# పంచాయతీ ఎన్నికల ఖర్చులపై పరిమితులు విధింపు

**సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థుల**
**గరిష్ట ఎన్నికల వ్యయం ఖరారు**
**ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే**
**కఠిన చర్యలు**
**జయశంకర్ భూపాలపల్లి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలు, అలాగే 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు పోటీ చేయు సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులకు అభ్యర్థుల గరిష్ఠ ఖర్చు పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు అందిన విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పదవి గరిష్ఠ ఖర్చు పరిమితి...2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ – సర్పంచ్ 2,50,000.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ 1,50,0002011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల మందికి పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ 50,0002011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామ పంచాయతీ – ఉపసర్పంచ్ 30,000జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని, నిర్ణయించిన పరిమితులకు లోబడి ఖర్చు చేయాలని, ఎన్నికల నియమాలు ఉల్లంఘన చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఖర్చుల పరిశీలన మరియు సంబంధిత పత్రాలు సమర్పణపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామస్థాయిలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షి కంగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.

## ట్రైబల్ క్రీడాకారులను అభినందించిన ఆర్ సీఓ హరి సింగ్

కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం కళాశాలలోని క్రీడాకారులు ఇటీవల జరిగిన జాతీయ, రాష్ట్ర స్థాయిలలో హ్యాండ్ బాల్, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ లలో అత్యంత ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలివారని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్ సీఓ హరి సింగ్ తెలిపారు. అదే విధంగా రానున్న రోజులలో ఇంకా పథకాలు సాధించాలని కోరారు. కార్యక్రమం లో ములుగు డీసీఓ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాద మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం , గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ కల్పన , పీడీ మహేందర్, పీఈటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ

కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడో విడత ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న మహాదేవపూర్, కాటారం మండలాల్లో అదనపు ఎస్పీ నరేష్ కుమార్ శుక్రవారం పర్యటించారు. క్లస్టర్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. నామినేషన్ వేసే అభ్యర్థులు మాత్రమే కేంద్రాల వద్ద ఉండాలని రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. కాటారం కేంద్రంలో నామినేషన్ ల కోసం వేచి చూస్తున్న వారికి అదనపు ఎస్పీకి సూచనలు చేశారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మహాదేవపూర్(పలిమెల), డిసెంబర్ 5, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం మోదెడు గ్రామంలో మడే లింగయ్య, కుర్సం సమ్మయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. మృతుల ఆత్మశాంతి చేకూరేలా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట పలిమెల మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీ పట్టివేత..

మహాదేవపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి చిరంజీవి అను లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా, హై స్పీడ్ తో బాగా త్రాగి లారీని నడిపినందున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## ఎన్నికల శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్,**
**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

గ్రామ పంచాయతీల మొదటి విడత ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించిన సిబ్బంది డిసెంబర్ 6వ తేదీ (శనివారం) జరగనున్న శిక్షణా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ సూచించారు. శిక్షణా తరగతులకు హాజరు విషయంలో ఎటువంటి మినహాయింపు ఉండదని, గైర్హాజరైన పక్షంలో ఎన్నికల నిబంధనలు మరియు నియమావళి ప్రకారం తగు చర్యలు తీసుకోబడనని ఆయన స్పష్టం చేశారు. ఉదయం 10 గంటలకు కేటాయించిన శిక్షణా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో శిక్షణ చాలా కీలకమని ఆయన సూచించారు.

## చిట్యాల లో మద్యం బ్లాక్

చిట్యాల డిసెంబర్ 5 ప్రభాతవార్త ;

మండల కేంద్రంలోని వైన్ షాప్ యజమానులు మద్యం బ్లాక్ చేస్తున్నారు. బ్లాక్ చేసిన మద్యాన్ని బెల్టు షాపులకు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. దీంతో మద్యం ప్రియులు షాప్ ఎదుట గలాటాకు దిగుతున్నారు. మద్యం ప్రియులకు కావలసిన మద్యం బాటిల్లను స్టాక్ లేదంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 8 పీఎం మద్యం బాటిల్ కోసం కొంతమంది వ్యక్తులు షాపుకు వెళ్లి అడిగారు ఆ బ్రాండ్ కు సంబంధించిన మద్యం స్టాక్ లేదని వైన్ షాప్ లో పనిచేసే సిబ్బంది చెప్పగా మద్యం ప్రియులు ఆగ్రహానికి వ్యక్తం వ్యక్తం చేస్తూ గలాటకు దిగారు. బెల్టు షాపులకు మద్యాన్ని తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ తమ జేబులు గుల్ల చేస్తున్నారని వారు ఆరోపించారు ఆరంభంలోనే హంసపాదు అన్నట్లుగా వైన్ షాపులను సిండికేట్ గా మారి నడుపుతున్నారని మండిపడుతున్నారు. నూతన దుకాణాలు లైసెన్సులు కేటాయించి, వారం గడవకముందే మద్యం ప్రియులను వైన్ షాపుల యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం చర్చ నీ అంశంగా మారింది. ఈ తతంగం అంతా జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తుకు అలవాటు పడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మద్యం బ్లాక్ చేసి విక్రయిస్తున్న యజమానులపై చర్యలు తీసుకొని , బెల్ట్ షాపులను తొలగించే లా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## రాత్రి వరకు కొనసాగిన నామినేషన్ దాఖలు

చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చివరి రోజు శుక్రవారం రాత్రి వరకు కొనసాగింది. మూడు రోజుల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మొదటిరోజు కేవలం 7 నామినేషన్లు దాఖలు కాగా చివరి రోజు నామినేషన్ల కోసం అభ్యర్థులు పోటాపోటీగా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. సమయంలోపే వచ్చిన అభ్యర్థులంతా కేంద్రాల్లోనే వేచి ఉన్నారు. వివిధ పార్టీల నుంచి వచ్చిన అభ్యర్థులు సర్పంచ్, వార్డు స్థానాలకు భారీగా నామినేషన్లు వేశారు. ఎల్లాయిగూడెం, కోనాపురం గ్రామాల్లో నామినేషన్ దాఖలు రాత్రి 8 దాటినా కూడా కొనసాగింది. అయినప్పటికీ ఎన్నికల యంత్రాంగం విధులను సమయస్ఫూర్తిగా కొనసాగించారు. ఏదేమైనా అడపదడపసాగిన నామినేషన్లు చివరి రోజు వరకు భారీ సంఖ్యలో కావడంతో ఎన్నికల కోలాహలంతో ఉత్కంఠంగా సాగుతుంది.

## సాయి ఆత్మహత్యకు ప్రభుత్వాలదే బాధ్యత

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :



బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి మరణానికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. గతంలో రిజర్వేషన్లు తగ్గిపోవటం ఇస్తామన్న 42శాతం రిజర్వేషన్ల హామీ నెరవేరకపోగా బీసీ రిజర్వేషన్లు మరింత తగ్గిపోవడంతో బలహీన వర్గాలలో ముఖ్యంగా యువత కొంతమంది ఆందోళన చెందుతున్నదనే విషయం సాయి ఆత్మహత్యతో రుజువైందన్నారు. ఒక్క రిజర్వేషన్ల విషయమే కాదు బీసీల అభివృద్ధి సంక్షేమంపట్ల కూడా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుతో బలహీన వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా తెలంగాణ రాదనే ఆందోళనతో 1200మంది ఆత్మ బలిదానాలు చేసుకున్న సంఘటనలు మరువకముందే సాయి ఆత్మహత్య సంఘటన జరగటం బాధాకరం. బలహీనవర్గాలు తమ వెనుకబాటుతనంపై ప్రభుత్వాలపై ప్రజాస్వామ్యక పోరాటాలకు సిద్ధం కావాలి కానీ ఆత్మహత్యలు లాంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. బలహీన వర్గాలకి అవకాశాలు కల్పించే విషయంలో ప్రభుత్వాలు తమవైఖరి మార్చుకోవాలని డాక్టర్ శేషు డిమాండ్ చేశారు.

# పట్టుదల వీడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలి

**-పార్టీ బలపరిచిన అభ్యర్థులే బరిలో ఉండాలి**

**-మిగతా అభ్యర్థులు ఉపసంహరించుకోవాలి**

**-క్రమశిక్షణ కలిగిన వారికి పార్టీలో ప్రాధాన్యత**

**-కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు**

**కొండేటి కొమరారెడ్డి**



సంగెం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

పట్టుదల వీడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరకాల నియోజకవర్గ స్థానిక ఎన్నికల ఇంచార్జి కొండేటి కొమరారెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా సంగెం మండల పరిధిలోని సంగెం, ఎలుగూరు రంగంపేట, నార్లవాయి, తిమ్మాపురం, తీగరాజుపల్లి, కాపుల కనపర్తి గ్రామపంచాయతీ స్థానాల్లో సర్పంచులు వార్డు నెంబర్లు అధిక సంఖ్యలో వేసిన నామినేషన్ల అభ్యర్థుల ఉపసంహరణలో భాగంగా ఆయా గ్రామాల్లో కొండేటి కొమరారెడ్డి పర్యవేక్షించి కాంగ్రెస్ కమిటీ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఒక వార్డు స్థానానికి నలుగురు సర్పంచ్ స్థానానికి ఆరు నుండి 8 మంది చొప్పున నామినేషన్ వేసిన అభ్యర్థులతో చర్చించి ఉపసంహరించుకునేలా తమదైన శైలితో వారిని ఉపసంహరించారు. గెలిచే వారిని మాత్రమే బరిలో నిలిపి మిగతా అభ్యర్థులను ఉపసంహరణ చేయించి తమ చతురతను ప్రదర్శించారు. అనంతరం సమావేశాలను ఉద్దేశించి కొమరారెడ్డి మాట్లాడుతూ ఉపసంహరించుకున్న అభ్యర్థులకు రాబోయే రోజుల్లో పార్టీలో బాధ్యతాయుతమైన వారికి కీలకమైన పదవులు దక్కుతాయని ఎవరు నిరుత్సాహపడకూడదని తమరు వేసిన నామినేషన్లలో ఆరవ తేదీన ఉపసంహరించుకొని పట్టుదల వీడి పార్టీ పరువు కోసం బరిలో ఉన్న వార్డు నెంబర్లను సర్పంచ్ అభ్యర్థులను అత్యంత మెజారిటీతో గెలిపించి గ్రామాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి ఎమ్మెల్యేకు కానుకగా ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం పాటుపడుతూ క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ఆయా గ్రామ కమిటీల సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల నాయకులు గుమ్మడి హరిబాబు, సోమిరెడ్డి అంజన్ రావు, మండల పార్టీ కన్వీనర్ కందగట్ల నరహరి, కాపుల కనపర్తి సొసైటీ డైరెక్టర్ సోలగుడి భాస్కర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా, నాయకులు రంగరాజు మహేష్ చంద్ర, ఇటుకల వీరయ్య, కర్జుగుత్త గోపాల్, ఇటుకల సుమన్, మైనాల రవీందర్, జుర్రు కుమారస్వామి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇటుకల రాములు, సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్న నాయకులు, వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన దృశ్యాలు


















# ములుగు వార్త

## గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్ష

**గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని**

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచన.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరి శీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరా బాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ మొదట,రెండో విడత నామినేషన్ల స్వీకరణ దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ రోజుతో ముగియనుండగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు,పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సుల అంశాల పై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ మొదటి దశ పోలింగ్ కు కావల్సిన బ్యాలెట్ పత్రాలను సంబంధిత ఎం .పి.డి.ఓ లకు అందజేయడం జరిగిందని వివరించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిపుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు,సర్వీస్ ఓటర్లు, టి పోల్ లో ఎప్పటికపుడు నమోదు చేయడం జరుగుతుందని తదితర అంశాల పై సన్నద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు.ప్రతి మండల ఏం.పి.డి ఓ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల వద్ద పంచాయతీ ఎన్నికల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అన్నారు.ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ కేంద్రం,ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే ఎస్.ఎస్. తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావు పేట మండలాలలో డిసెంబర్ 7 న, రెండవ విడత ఎన్నికలు జరిగే మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్ మండలాలలో డిసెంబర్ 12న, మూడవ విడత ఎన్నికలు జరిగే వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాలలో డిసెంబర్ 15 న సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల ఏర్పాటు.**

**పరీక్ష రాయనున్న 515 మంది విద్యార్థులు.**

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలలో 515 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్.జి తన ఛాంబర్‌లో జవహర్ నవోదయ విద్యాలయ అధికారులు, సంబంధిత అధికారులతో పరీక్ష ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి మాట్లాడుతూ మామునూరు జవహర్ నవోదయ విద్యాలయ వరంగల్ జిల్లాలో 202627 విద్యా సంవత్సరం లో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు 13 డిసెంబర్ 2025 ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు.ములుగు జిల్లాలో ప్రవేశ పరీక్ష కోసం ఏటూరు నాగారంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 162 మంది విద్యార్థులు , ములుగు బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో 192 మంది విద్యార్థులు, ములుగు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 161 మంది విద్యార్థులు, మొత్తం మూడు పరీక్షా కేంద్రాలలో 515 విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని,ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులుwww.navodaya.gov.in వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు విద్యాలయ హెల్ప్ లైన్ నెంబర్ 9110782213 కి ఫోన్ చేసి తమ వివరాలు తెలిపి హాల్ టికెట్ ను పొంద వచ్చని తెలిపారు.ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 గంట లనుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు, ఎమర్జెన్సీ సర్వీస్, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఇంచార్జి లక్ష్మ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు సలీం, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ధనికులకు పేదలకు మధ్య జరుగుతున్న పోరు

పేదింటి బీసీ బిడ్డ శ్రీలతను భారీ మెజార్టీతో గెలిపించాలి

గ్రామ అభివృద్ధిని చూసి ప్రజలు ఓటెయ్యాలి

కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో పేదలకు ఎన్ని ఇండ్లు ఇచ్చారు

ఆత్మ పరిశీలన చేసుకోవాలి

స్థానిక మహిళలకు టికెట్ కేటాయించలేని పరిస్థితిలో బి ఆర్ ఎస్

ఏటూర్ నాగారం మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 5:** ఏటూర్ నాగారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు ధనిక వర్గానికి పేదలకు జరుగుతున్న పోరని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని ఒడవాడ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిని బీసీ బడుగు బలహీన వర్గాల పేద బిడ్డకు టికెట్ కేటాయించడం జరిగిందని పేదింటి బీసీ బిడ్డ శ్రీలతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం 100 ఇండ్లు కేటాయించిన ఇప్పటికీ 1000 ఇండ్లు పేదలకు ఉపయోగపడేవని ఎన్ని ఇండ్లు ఇచ్చారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో సుమారు ఏడువేల మంది మహిళలు ఉన్న స్థానిక మహిళకు టికెట్ కేటాయించే స్థితిలో బిఆర్ఎస్ పార్టీ లేదని ఆమె విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు కాకుండా బీసీ అట్టడుగు వర్గాల పేదింటి బిడ్డలు కూడా పేదల కోసం సేవ చేసేందుకు రాజకీయాల్లోకి రావాలని వారికి నమ్మకం కలిగించేందుకే తాను ఈరోజు ప్రచారంలో పాల్గొన్నానని ఆమె అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరంలోపే మండలానికి 200 ఇందిరమ్మఇండ్లను మంజూరు చేశామని నియోజకవర్గానికి 5000 ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. అనతి కాలంలోనే మండల కేంద్రానికి ఆరు కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చేపల మార్కెట్ నుండి వై జంక్షన్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ,బస్సు డిపో నిర్మాణం సిసి రోడ్లు, ఫైర్ స్టేషన్, కూరగాయల మార్కెట్ భవన సముదాయము నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటికే 15 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికై నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మార్చిలోపు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోతే 15 ఫైనాన్స్ ద్వారా గ్రామాలకు వచ్చే మూడు వేల కోట్ల రూపాయల నిధులు ఆగిపోతాయని ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని, గ్రామ అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయాలని, ఏ టూర్ నాగారం మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీలతను, మరియు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్స వడ్ల వెంకన్న, చిటమట రఘు, గుడ్ల దేవేందర్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యురాలు వలియా బీ సలీం ,ముక్కెర లాలయ్య, ఖలీల్ ఖాన్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్, వెలగందుల మాధవ్, వావిలాల చిన్న ఎల్లయ్య గౌస్, కటుకూరి రాధిక, కర్ల అరుణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# 108 అంబులెన్స్‌లో నిండు గర్భిణీకి సుఖ ప్రసవం

### సమయస్ఫూర్తి ప్రదర్శించిన 108 సిబ్బంది



**ఆలేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఆలేరు పట్టణ ప్రాంతానికి చెందిన నిండు గర్భిణీ సరితకు అకస్మాత్తుగా పురిటినొప్పులు మొదలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, హుటాహుటిన అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది అప్రమత్తంగా స్పందించారు. ఆలేరు నుంచి భువనగిరి వైపు ప్రయాణిస్తున్న సమయంలోనే పరిస్థితి అత్యవసరంగా మారడంతో, అంబులెన్స్‌లోనే ప్రసవం చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంగా శిశువు మెడకు బొడ్డుతాడు చుట్టుకుని ఉండటంతో ప్రమాద పరిస్థితి నెలకొన్నా, 108 ఈ ఎం టీ వెంకటేష్, పైలట్ మహేందర్ రెడ్డి సమయ స్ఫూర్తితో, నైపుణ్యంతో వ్యవహరించి సుఖ ప్రసవం జరిపారు. ఇది సరితకు మూడో ప్రసవం కాగా, ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. అనంతరం మెరుగైన ప్రథమ చికిత్స అందించేందుకు వారిని భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పేషెంట్ బంధువులు అత్యవసర సమయంలో అద్భుతంగా సేవలందించిన ఈ ఎం టీ వెంకటేష్, పైలట్ మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవాభావాన్ని అభినందించారు

# అన్ని గ్రామపంచాయతీలు బి ఆర్ ఎస్ కైవసం చేసుకుంటుంది

### మాజీ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**మోటకొండూర్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:** ఆలేరు నియోజకవర్గంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక లలో అన్ని గ్రామపంచాయ తీలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుం టుందని మాజీ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు ఆయన శుక్రవారం మండల కేం ద్రంలో ఎన్నికల నూతన కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఏ విధంగా ముందుకు పోవాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసి మోటకొండూరు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డెబోయిన శ్రీలత నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి మల్లేష్ యాదవ్ సస్పెన్షన్

**మోటకొండూర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:**

మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరబోయిన మల్లేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ నుండి 7 సంవత్సరాల పాటు టీ పీ సీ సీ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ప్రకటించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సిరబోయిన మల్లేష్ యాదవ్ గతంలో కూడ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతూ అంతర్గతంగా బి ఆర్ ఎస్ పార్టీ కి సహకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి కారకులవ్వడమే కాకుండా ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలలో కూడ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థికి బహటంగా సహకరిస్తున్నారనే నెపంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం నిర్ణయం తీసుకు న్నారని గంగాపురం మల్లేష్ తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలో నైన పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇతర పార్టీ అభ్యర్థులకు సహకరించేవారిని కూడ పార్టీ సస్పెన్షన్ చేస్తుందని గంగాపురం మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కొంతం మోహన్ రెడ్డి, ఇల్లందుల మల్లేష్, బుగ్గ కొమురయ్య, కంకల ఎలేందర్, రేగు శ్రీనివా స్, జూకంటి మధు, భూమండ్ల అశోక్, ఆలేటి ఉమేష్, బుగ్గ మహేష్, బాల్ద సిద్దులు, జల్తారు రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొలనుపాకలో ఓటర్ అవగాహనా ర్యాలీ

**ఆలేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త**




ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఓటర్ అవగాహనా, చైతన్య కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వ హించారు. ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో జడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొని మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం మంచినేతలను సర్పంచ్, వార్డ్ మెంబర్లను, ఎన్నుకోవడం అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. మన గ్రామ భవిష్యత్తు కోసం ఓటు హక్కు అమూల్యం. ఎవరు ఎలాంటి ప్రలోభాలు డబ్బు, మద్యం, బహుమతులు, ఇచ్చినా వాటికి లోనుకాకుండా, మంచి నాయకులను ఎన్నుకొనేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి, కోరారు. అనంతరం మహిళలందరికీ మేము తప్పక ఓటు వేస్తాం అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డీపీఎం బాలరాజు, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ సత్యంజనేయ ప్రసాద్, ఏ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ సుప్రియ, ఏపీఎం సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ భాస్కర్, ఏ ఈ ఓ శివ, హెచ్ ఎం వేణుగోపాల్, సీసీ లు సరస్వతి, శివకుమార్, వి ఓ ఏ మహిళా సంఘ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ సర్పంచ్‌గా భూమండ్ల జయమ్మ నామినేషన్ దాఖలు

**మోటకొండూర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:**



మోటకొండూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకుల తో కలిసి డప్పు చప్పులతో కోలాటా లతో భారీ ర్యాలీగా గ్రామపంచా యతీ కార్యాలయానికి వెళ్లి ఎన్ని కల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు ప్రచార అస్త్రాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించ డానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నల్లగొండ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కీలక నిర్ణయం

**నల్గొండ టౌన్ డిసెంబర్ 05, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణ 17వ వార్డు, పద్మా నగర్‌కు చెందిన మహమ్మద్ నజీర్ కు కొత్త బాధ్యతలు. పార్టీ ఆదేశాల మేరకు నజీర్‌ను బిఆర్ఎస్ నల్లగొండ పట్టణ మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వుల జారీ. నజీర్ నియామకంతో బిఆర్ఎస్ మైనార్టీ విభాగంలో కొత్త ఉత్సాహం. నియామక కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, నాయకుడు పెండెం ధనుంజయ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సిపిఐ అభ్యర్థిని గెలిపించాలి,

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 05,ప్రభాతవార్త:** గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఈరోజు యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ మర్రిగూడ అభివృద్ధి కొరకు ప్రజా సంక్షేమం కొరకు సిపిఐ అభ్యర్థి స్వప్న జగన్ ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఇల్లు లేని నిరుపేదల ఇండ్ల స్థలాల కొరకు గ్రామ అభివృద్ధి ఏకైకి లక్ష్యంగా పనిచేస్తానని స్వప్నజగన్ ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, హరిచంద్ర, పెరబోయిన మహేందర్ యాదగిరిగుట్ట మున్సిపల్ సెక్రెటరీ బబ్బూరి శ్రీధర్, శాఖ కార్యదర్శి స్వామి లక్ష్మి, కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ కమ్యూనిస్టు పోరుబిడ్డ కటకం అంజన్న



**రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త** వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన కామ్రేడ్ కటకం అంజన్న అమరత్వానికి 45 సంవత్సరాలు నిండాయని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు. రాజా పేట మండలం రఘునాథ పురం ఇలాఖాలోని కామ్రేడ్ కటకం అంజన్న స్మారక స్థూపం వద్ద అంజన్న 45 వ వర్ధంతి సభ శుక్రవారం సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు కామ్రేడ్ ఉచ్చంతల మల్లేష్ జెండాను ఎగురవేశాడు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా నాయకులు అన్ రెడ్డి బాల్ రెడ్డి, వగ్గు మల్లయ్య, ఎర్ర మల్లేష్, కొంగరి సాయిరాం, గడ్డం మంకయ్య, మార్క నారాయణ, ఇంజ శ్రీను, గడ్డం యాదగిరి, బరిగె రాములు, పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.

రాజాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్, వార్డు మెంబర్స్ సంబంధించి బ్యాలెట్ పేపర్స్ వెరిఫికేషన్ అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి పరిశీలించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే నాగవేణి సమక్షంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో వెరిఫికేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్, మండల విద్యాధికారి చందా రమేష్, పర్యవేక్షకులు ఏ. ఇన్నారెడ్డి, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



## డిజిటల్ సాంకేతిక యుగంలో అతి జాగ్రత్తగా ఉండాలి

ధర్మసాగర్ నవంబర్ 5 (ప్రభాతవార్త):

డిజిటల్ సాంకేతికత యుగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముందని ధర్మసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ జాని పాషా అన్నారు .మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ సాంకేతికత అనుకూలతలు ప్రతికూలతలు పై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు.కృత్రిమ మేధ,డిజిటల్ టెక్నాలజీ మానవ జీవితాన్ని ,సేవల రంగాన్ని సులభతరం చేసిందని జ్ఞానం అందరికీ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.అదే సమయంలో దాని వలన అనేక సమస్యలు అవశ్యతులకు దారితీస్తున్నాయని అన్నారు.సైబర్ మోసాలకు గురైన వారు గోల్డెన్ అవర్ లోనే 1930 నంబర్ లేదా సైబర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని



సూచించారు.జ్ఞానం నైపుణ్యాల కోసమే సామాజిక మాధ్యమాలను ఉపయోగించాలని కోరారు.ఇన్స గ్రామ్ వంటి వేదికలు విద్యార్థుల సృజనాత్మకతను తగ్గిస్తున్నాయని చెప్పారు ప్రిన్సిపాల్ ఆన్నాల శ్రీనివాస్ అధ్యక్షత లో జరిగిన ఈ కార్యక్రమంలో యన్ యన్ యస్ అధికారి మంజుల యన్ సి సి అధికారి గణేష్ అధ్యాపకులు అజం రవళి ఉషారాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం కేసీఆర్ స్వరాష్ట్ర పోరాటం

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు

కేసీఆర్ పోరాటం నేటి తరం విద్యార్థులకు తెలియజేయాలి

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఉద్యమ నేత, స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ చరిత్ర, త్యాగాలు, ఉద్యమ కారుల పోరాటాన్ని నేటి తరానికి, విద్యార్థులకు, రానున్న తరానికి తెలిపేందుకే దీక్షా దివస్ కార్యక్రమాన్ని 11 రోజుల పాటు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా నేడు 05122025 శుక్రవారం రోజున బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు హాజరు అయ్యారు. వందలాది మంది విద్యార్థులు వ్యాస రచన పోటీల్లో పాల్గొన్నారు.కాగా బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు గారు మాట్లాడుతూ నేటి తరానికి తెలంగాణ ప్రాంతం చరిత్ర, వెనుకబాటు, 60 ఏండ్ల అణచివేత, 14 ఏండ్ల కేసీఆర్ స్వరాష్ట్ర పోరాటం, 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలన, సంక్షేమం, అభివృద్ధిని వివరించాల్సిన అవసరం ఉంది అని అన్నారు.కేసీఆర్ గారి స్వరాష్ట్ర తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉంది. కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా



11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను స్వాధించారు.తెలంగాణ ఎవరో ఇస్తే వచ్చింది కాదు...వారి ప్రాణ త్యాగాలే నేటి స్వరాష్ట్రం, విద్యార్థులు, కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక ఉద్యమానికి అండగా నిలిచారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నేటి విద్యార్థులకు కేసీఆర్ పోరాటం, ఉద్యమ నేపథ్యం, తెలంగాణ అభివృద్ధిని తెలిపేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం అభినందనీయం, 2009 నవంబర్ 29న కేసీఆర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. నాటి పోరాట దీక్షను స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఏడాది 11 రోజుల పాటు దీక్షా దివస్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది అని అన్నారు. కార్యక్రమంలో కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ కత్తెరపెల్లి దామోదర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, హనుమకొండ జిల్లా కో ఆర్డినేటర్ గండ్రకోట రాకేష్ యాదవ్, బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు గొల్లపెల్లి వీరస్వామి, పస్తం అనిల్ కుమార్, కోరపెల్లి రాజేష్, రాసూరి రాజేష్, స్నేహిత్, భార్గవ్, పవన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్గఢ్లో ఆదివాసులపై లాటి చార్జ్ చేయడం హేయమైన చర్య

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండ లోని అశోక జంక్షన్ లో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో చతిస్గఢ్ లోని అస్ దేవ్ అడవుల్లో అడవులను నాశనం చేస్తూ బొగ్గు త్రవ్వకాలకు నిరసనగా ఆదివాసులు వేల సంఖ్యలో ర్యాలీ తీసిన వారిపై పోలీసులు లాఠీ చార్జి చేయడన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడిఎస్యు విద్యార్థి నాయకులు నిఖిల్, వెంకట్,అజయ్, ఈశ్వర్,ప్రణయ్, పవన్,రవితేజ ను హన్మకొండ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ లు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్నటువంటి ఆదివాసి బిడ్డలపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమని. ఆదివాసీ రక్షణ గా ఉన్నటువంటి రాజ్యాంగబద్ధమైన షెడ్యూల్ 5 ను 6 ను 1/70, పెస చట్టాన్ని అమలు పరచకుండా కేంద్రం లోని బిజెపి సర్కార్ తుంగలో తొక్కుతూ ఈ దేశ పౌరులకు చెందవలసిన అడవులు, ఖనిజ సంపదను అంబానీ, అదని, టాటా, వేదాంత్, జిందల్ నేషనల్ మల్టీ నేషనల్ కార్పొరేట్లకు కంపెనీలకు అప్పచెప్పుతూ ఆదివాసులు




జీవన ఆధారమైనటువంటి అడవిని నాశనం చేస్తూ పర్యావరణాన్ని కాలుష్యంపరుస్తూ దేశ సంపద అంతా దేశంలో పదుల సంఖ్యలో ఉన్నటువంటి కార్పొరేట్ కంపెనీలకే అప్పచెబుతున్నారని వారు విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఆదివాసి పతనానికి కోరుకుంటున్నారని ఈ తవ్వకాలను తక్షణమే ఆపివేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో ఓటును అభ్యర్థిస్తున్న బాలసాని సురేష్

డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: నవరంగల్ న్యాయస్థానం ప్రాంగణంలో బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి ప్రాధాన్యత ఓటును తనకే వేయాలని బాలసాని సురేష్ గౌడ్ న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ మెంబర్ అభ్యర్థి బాలసాని సురేష్ గౌడ్ కు అడ్వకేటు మిత్రులుసాదర స్వాగతం పలికి ఎన్నికల ప్రచారానికి సానుకులంగా స్పందిస్తూ న్యాయవాదులు సమస్యలను ప్రస్తావిస్తూ , పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా కలిసిన న్యాయవాదులు తమ మద్దతును ప్రకటించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, జయకర్, అంజయ్య గౌడ్, సి ఎన్. రాజేంద్ర ప్రసాద్, వలస సుదీర్, సాంబాశివరాజు గౌడ్, ముసిపట్ల శ్రీ ధర్ గౌడ్, కూనూర్ రంజిత్ గౌడ్, రమాకాంత్, జై పాల్, భద్రయ్య , శ్రీనివాస్, , శ్రావణ్ క,రవి కుమార్, రమేష్, విక్రమ్, నేరెళ్ల నవీన్, మాచర్ల పద్మావతి కిషన్ గౌడ్, న్యాయవాద మిత్రులు, అనంతుల రమేష్ గౌడ్, నీల శ్రీ ధర్, అంబాల వేణు గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది

డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజు నియోజకవర్గ పరిధిలోని 54 !! 6 వ డివిజన్ లలో రూ.4.26 కోట్లతో మంచి నీటి పైప్ లైన్,సీసీ డ్రైన్,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు సుమారుగా 4 కోట్ల పై చిలుకు నిధులతో ఆయా డివిజన్ లలో పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.54, 6వ డివిజన్ లలో సొంత డివిజన్లు అని రెండు డివిజన్ లలో ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను చేస్తున్నామని తెలిపారు. రానున్న అతికొద్ది రోజుల్లోనే రూ 1000 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించనున్నారని తెలిపారు. ఆనాడు పీసీసీ హోదాలో హనుమకొండ నగరానికి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో అన్నింటినీ నెరవేర్చే దిశగా పనులు చేపట్టారని అన్నారు. పోచమ్మకుంట శ్మశాన వాటిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టితో కిరాయి ఇండ్లలో ఉన్న కుటుంబాలకు మరణం భారం కాకూడదని ప్రత్యేక గదులను ఏర్పాటుచేయడం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని అబ్దుల్ నదిషా దర్గాకి గిలాఫ్ చాదర్ పంపిన వినయ్ భాస్కర్

డిసెంబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హన్మకొండ జిల్లా మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురు ఆరోగ్యాలతో ఉండి మళ్ళీ ముఖ్యమంత్రి గా ప్రజలకి సేవలు అందించాలని కోరుకుంటూ హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయం నుండి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో అబ్దుల్ నదీషా దర్గా కి గిలాఫ్ చాదర్ పంపడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం సీనియర్ నాయకులు మహ్మద్ నయీమ్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులు దర్గా లో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. అనంతరం గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ (మిషన్ హాస్పిటల్) లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సోనీ, షఫీ, అఫ్జల్, మహమూద్, ఖలీల్ అహ్మద్, ఇస్మాయిల్, సర్దార్, అన్వర్, అబ్బు, హుస్సేన్, తస్లీం,అమీనా బీ, నసీర్, ఇఫ్రోజ్, మాజిద్, అజ్జు, భాషి, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## -సీఎం రేవంత్ రెడ్డి

**నర్సంపేట,డిసెంబర్ 5,ప్రభాతవార్త**



ప్రజల మౌళిక అవసరాలను గుర్తించి సుభిక్షమైన ప్రజాపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసం రాష్ట్ర ప్రజల అశీస్సులు మాపై ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలు సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2023డిసెంబర్ 3న ఓటు అనే ఆయుధంతో దుర్మార్గమైన పాలనను అంతం చేసి ప్రజాపాలనకు పునాదులు వేసిన రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ పాలనను సాధించారన్నారు. వరంగల్ జిల్లా అంటేనే ఉద్యమాల పురిటిగడ్డ అని కాకతీయ రాజులు సమ్మక్క సారక్క,చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య, జయశంకర్,పివి నరసింహరావులు పుట్టిన జిల్లా అని వరంగల్ కాకతీయ యునివర్శిటీ ఉద్యమ ప్రస్థానం ఎంతో గొప్పదని వరంగల్ జిల్లా అంటేనే తాను మురిసిపోతానని అన్నారు.తెలంగాణ వస్తే సమస్యలు తీరుతాయని రెండు సార్లు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు.పది ఏండ్లలో రాష్ట్రాన్ని అదోగతి పట్టించి పాలకులు అకాశమంతా ఎత్తు ఎదిగారని అన్నారు.ఫామ్‌హౌసులు,విమానాలు కొనుక్కున్నారే కానీ ప్రజల బాగోగులు పట్టించుకోలేదన్నారు.2004లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోకి రాగానే 24 గంటలు ఉచిత విద్యుత్‌పై సంతకంపెట్టి రైతులకు 1200కోట్ల పంట రుణాలు మాఫీ చేశారన్నారు.ఉచిత కరెంట్ అనేది కాంగ్రెస్ పెటెంట్ అని అన్నారు.రెండెళ్లా కాలంలో అధికారం చేపట్టిన తాము కోటి 50లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని 25లక్షల 30వేల మంది రైతులకు 2614కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు.దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ ముందుకు పోతుందన్నారు.రాష్ట్రంలో 1కోటి 56లక్షల మెట్రిక్ టన్నుల వరి ధన్యం ఉత్పత్తి చేస్తున్నామన్నారు.రైతులు పండించే సన్న ధన్యానికి క్వింటకు రూ.500బోనస్ ఇస్తున్నామన్నారు.రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. బిఆర్ఎస్ 10ఏండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోటి 10లక్షల కొత్త కార్డులు ఇచ్చి 3కోట్ల 10లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు.దీనివల్ల ప్రభుత్వానికి 13వేల కోట్ల భారం పడుతుందన్నారు.అదేవిధంగా పేదలకు నీడ కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో 25లక్షల ఇండ్లు ఇస్తే 10ఏండ్ల బిఆర్ఎస్ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500ఇండ్లు ఇచ్చామని ఇందుకోసం 22వేల 500కోట్ల బడ్జెట్ కేటాయించమన్నారు.నర్సంపేటకు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో మరో 3500ఇండ్లు ఇస్తామన్నారు.దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ఆదర్శంగా తీసుకొని ఎడ్యూకేషన్,ఇరిగేషన్,కమ్యూనికేషన్ అనే నినాదంతో తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌ను ఈనెల 8న హైదరాబాద్‌లో నిర్వహిస్తామన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో 27వేల కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేసి వారికి ఆర్టీసీ బస్సులు, సౌరవిద్యుత్ నిర్వహణ,పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలను అప్పజేప్పమన్నారు. హైదరాబాద్‌లో శిల్పరామం వద్ద భూమి కేటాయించి 150షాపులు ఏర్పాటు చేయించమన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర ఇస్తామని ప్రసుత్తం 65లక్షల మందికి ఇచ్చామని మరో 35లక్షల మందికి ఇస్తామన్నారు.ప్రతి ఆడబిడ్డకు చీర ఇచ్చే బాధ్యత తనదేనని అన్నారు.ప్రతి మనిషి ఎదగడానికి విద్య ఎంతగానే ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని ఇందుకోసం విద్యపరంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 61,371మందికి ఉద్యోగాలు ఇచ్చామని మరో 40వేల ఉద్యోగాలు భర్తి చేస్తామన్నారు. గ్రామాల నుంచి,మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు పంచాయితీ రోడ్లు నిర్మించుటకొరకు రూ.20వేల కోట్లు కేటాయించమన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి చేసే యువ నాయకులను సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలన్నారు .ఇవన్నీ సాధించడం కోసం ప్రజలు అండగా ఉంటే ఢిల్లీని ఢీకొట్టి అయిన నిధులు సాధిస్తానన్నారు.ఈ సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క,ఎంపీ బలరాంనాయక్,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాగరాజు,నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, రాంచందర్‌నాయక్, సీఎం ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్‌రాంరెడ్డి,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ హరిష్‌రెడ్డి, నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణరెడ్డి, పీసీసీ నాయకులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ఏకగ్రీవ సర్పంచి మంత్రి అభినందన

**భీమదేవరపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



గాంధీ నగర్ గ్రామ సర్పంచ్ గా కీర్తన లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రోజున హైదరాబాదులోని రాష్ట్ర రవాణా బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో గాంధీనగర్ ఏకగ్రీవసర్పంచ్ కేతిరిలక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలువగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపిన అనంతరం మంత్రి మాట్లాడుతూ సర్పంచిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. గాంధీ నగర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నుకోవడం ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు ఏర్పాటు చేయాలని ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డి మంత్రిని కోరారు.

## కెవికె లో నేల దినోత్సవ కార్యక్రమం

## ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బిందు మాధురి

**వరంగల్ సిటి డిసెంబర్5 ప్రభాతవార్త**




పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు లో ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు.పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం అసోసియేట్ డిన్ డా. శ్రీనివాస్ రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. బిందు మాధురి పాల్గొని మాట్లాడారు.రైతుల కోసం నేల పరీక్ష సేవలను వివరించారు.రైతులు నేల స్వభావాన్ని అర్థం చేసుకుని శాస్త్రీయ మార్గాల్లో పంట సాగు చేయాలని సూచించారు.రైతులు నేల సారాన్ని కాపాడుకునేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల మార్పిడి, సేంద్రియ పదార్థాల వినియోగం,నేల ఆరోగ్య కార్డుల ప్రాముఖ్యతను వివరించారు.రైతుల ఆదాయాన్ని పెంచేందుకు నేల నిర్వహణ కీలకమని సూచించారు.పచ్చి రొట్టె పంటలు,పప్పు దినుసు పంటలు,సేంద్రియ పదార్థాన్ని నేలకు అందించి నేల భౌతిక స్థితిని,నీటిని నిల్వ ఉంచుకునే తత్వాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ కెమికల్స్ ఫర్టిలైజర్స్ రీజినల్ మేనేజర్ పురుషోత్తం, సీనియర్ ఆఫీసర్ అభిజిత్, కె వి కె శాస్త్రవేత్తలు డాక్టర్లు సౌమ్య,రాజు, సాయికిరణ్, గణేష,యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు పరచాలి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ రాజనీతి శాస్త్ర సెమినార్ హాల్‌లో డాక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ అధ్యాపకులు కామారెడ్డి డిక్లరేషన్ తెలంగాణ ప్రభుత్వం అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఆచార్యులు ఆచార్య మురళీ మనోహర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు పరచాలని, తెలంగాణలో విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి బీసీ ఆధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. మరొక అతిథి ఆచార్య సారంగపాణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల సమస్యలతో పాటు మేమెంతో మాకంత వాటా దక్కడానికి యూనివర్సిటీల లోనే నిర్మాణం జరగాలని, 42శాతం రిజర్వేషన్లు సాధించడాని బీసీ ఉద్యోగులు, అధ్యాపకులు విద్యార్థులు ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ రిజర్వేషన్లపై రాష్ట్రవ్యాప్త బిసి టీచర్స్ ఫోరంను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి సెమినార్లు డెలిగేట్స్ నిర్వహించి మీడియా ద్వారా విషయాన్ని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య స్వర్ణలత, ఆచార్య సుధాకర్, ఆచార్య ఐలయ్య, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడారు. బీసీ వాదం కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరచారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని పోరాడాలని సమావేశం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఆచార్య సదానందం, ఆచార్య శాస్త్రి, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ శ్రీలత, డాక్టర్ సునీత, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, జనరల్ బిసి టీచర్స్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కట్ల రాజేందర్ పదవి కొనసాగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల పదవిని మరొక సంవత్సర కాలానికి కొనసాగిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ఆమోదంతో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు, ఆచార్య రాజేందర్ కట్ల అ పదవిలో మరో సంవత్సరం కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేయూలోని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య రాజేందర్‌ను అభినందించారు.

**– జంతు శాస్త్ర విభాగ బిఓఎస్‌గా ఆచార్య ఈసం నారాయణ..:**

కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అద్యక్షురాలుగా జంతు శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య జి.షమితా ను రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆమోదంతో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆచార్య షమితా ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ నుంచి బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అకాడ్యా షమితాను అభినందించారు.



## అక్రమ నిర్మాణాలు తొలగింపు

**వరంగల్ సిటి డిసెంబర్5 ప్రభాతవార్త**



వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు ఏరియా వద్ద అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు,పాన్ షాప్ డబ్బులను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు.నాయుడు పంపు సర్కిల్ నుండి బెస్తం చెరువు వరకు జాతీయ రహదారి వెంట కొంత మేరకు ఆక్రమించి షాపుల ముందు,ఇంటి ముందు రేకుల షెడ్ లు,పాన్ షాప్ డబ్బులు ఏర్పాటు చేయడం వలన వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రెండు చోట్ల ప్రమాదాలు జరిగి మృతి చెందడం జరిగింది.ఆ కారణంగా అక్రమ నిర్మాణాలు తొలగింపు చేశామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.ఈ తొలగింపు ప్రక్రియ అనేది కలెక్టర్,ఉన్నతాధికారుల ఆదేశాలను సారం శుక్రవారం రోజు తొలగింపు ప్రక్రియ కొనసాగించనున్నారు.

# సృజనాత్మకత - ధృఢ సంకల్పానికి ప్రతీక దివ్యాంగులు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త :*

శారీరకంగా వికలాంగులైనా మానసికంగా సామర్థ్యపరంగా సకలాంగులతో సమానమే అని దివ్యాంగులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని, స్థానిక జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సృజనాత్మకత, సంకల్పంతో దివ్యాంగులు అన్నిరంగాల్లో తమ ప్రత్యేకతను చాటుతున్నారన్నారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల సంక్షేమంకోసం ప్రత్యేకదృష్టి పెడుతున్నారన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో రేడియాలజీ హబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో అన్నిరకాల పరీక్షలు నిర్వహిస్తున్నరన్నారు. అదేవిధంగా సదరం సర్టిఫికెట్లు ఆపిల్ సిస్టంను కూడా యుడిఐడిలో పొందుపరిచారని తెలియజేశారు. మహిళా దివ్యాంగుల సంఘాలు కూడా ఏర్పాటు అయ్యాయని అందులో సభ్యులుగా నమోదు కావాలన్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం అన్నివిధాలుగా తోడుగా ఉంటుందన్నారు. మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రోత్సాహం, సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీడబ్ల్యుఓ కోదండరాములు, దివ్యాంగుల జిల్లా కమిటీ సభ్యులు పాముకుట్ల చందు, పంతులు ప్రభాకర్, మేకల సమ్మయ్య, బోట్ల సుమతి, మట్టి కిషన్, తాళ్లపల్లి కుమార్, రావుల సత్యనారాయణ దివ్యాంగుల సంక్షేమ సంఘ నాయకులు, దామెర రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ సయ్యద్ మున్నావర్, సిడిపివో సత్యవతి, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## పధోన్నతిపై బదిలీ అయిన ఉపాధ్యాయుడు వాసు కు ఘనసన్మానం

*జనగామ టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త :*

గతనెలలో స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొంది ఘనపూర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు వాసు కు శుక్రవారం ప్రభుత్వం గిరిజన బాలురఆశ్రమ పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు వాసు ఈ పాఠశాలకు వచ్చి సంవత్సరమే అయినప్పటికి అనేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల మన్ననలు పొందారని, పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అంతా కలిసి పధోన్నతిపై బదిలీ అయిన వాసును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వాసు మాట్లాడుతూ ఈ హాస్టల్లోనే చదువుకొని ఈ పాఠశాలోనే ఉపాధ్యాయుడిగా పని చేయడం చాలా అదృష్టం అని, అలాంటి అదృష్టం నాకు దొరికిందని, ఈ పాఠశాలలోనే చదువుకుని పద్మశ్రీ అవార్డు పొందిన సోమ్లా నాయక్ కూడా ఈ హాస్టల్ లోనే చదువుకున్నారన్నారు. స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులందరు బాగాచదివి గొప్పస్థాయిలో ఉండాలని కోరారు. పేద విద్యార్థులకు విద్య నేర్పే అవకాశం కల్పించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మన ఆలోచన విధానమే శక్తివంతమైన ఆయుధం అని, అలాంటి ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని కోరారు. "వీడ్కోలు" అంటే మళ్ళీ కలిసే వరకు ఒక మంచి జ్ఞాపకంగా మిగలాల్సిన కలయికలోని చివరి క్షణాలు అని, ఆత్మీయులను గుండెకు హత్తుకుని నీకు నేనున్నాను దిగ్విజయంగా వెళ్ళిరమ్మంటు ఇచ్చే భరోసా అని, మీరందరూ ఇచ్చిన భరోసాతో తప్పక మంచి పేరు తేవడానికి ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రతన్‌సింగ్, జయరాం, రాములు, ఉపేందర్, రాజయ్య, పరమేశ్వర్, శత్రు, స్వరూప, కవిత, సారయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల్లో పొత్తులు.. జిత్తులు..ఎత్తులు..!

*బచ్చన్నపేట, డిసెంబరు 5 ప్రభాతవార్త :*

ఏరా పోచయ్య ఏం చేద్దాం ఈసారి... పార్టీకి నిలబడదామా, పోటీ చేసే వ్యక్తిని బట్టి ఓటేద్దామా.. లేదురా వెంకటయ్య పార్టీ గీర్టీ జానా నహీ... గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తిని చూసి ఓటు వేద్దాం. వాళ్ల ఎరచూపే డబ్బులు ఎల్లకాలం ఉండవు. గ్రామ సమస్యలపై పట్టు ఉన్న వ్యక్తికి గెలిపిద్దాం అంటున్నారు గ్రామాల్లో ప్రజలు. గతంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పార్టీలు స్థానికసంస్థల ఎన్నికలు వచ్చేసరికి పార్టీ గుర్తులు లేకపోవడంతో గతంలో ఉన్న వైరంను మరచి భాయ్ భాయ్ అనుకుంటూ సర్పంచ్‌గా అభ్యర్థిని పోటీలో నిలుపుతున్నారు. టీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీలు కలిసి అక్కడక్కడ గ్రామ పంచాయతీల పోటీలో నిలపడంతో కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలో నిలుపుతూ కలిసొచ్చే వారితో ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామాల్లో ఓటర్ నాడిని కనిపెట్టడానికి నాయకుడు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు ఓ మాట, తర్వాత ఒక మాట అంటూ నాయకత్వంపై కేడర్లో అసంతృప్తి ఉండటంతో ఓటర్లు సైతం మైండ్‌గేమ్ ఆడుతున్నారు. అధికార పార్టీ ఎక్కువ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తుంటే, ఇతరపార్టీలు సైతం పొత్తులతో చాపకింద నీరులా సర్పంచ్ స్థానాల గెలుపుకోసం ప్రయత్నాలు చేస్తుంది. ఆయా పార్టీలో అసంతృప్తితో ఉన్న నాయకత్వం ఇతరపార్టీల అభ్యర్థులు గెలుపుకోసం తెరచాటున నడుపుతున్నారనేది బహిరంగ చర్చ. ఏదేమైనప్పటికీ ఎలక్షన్ నాటికి ఓటర్ నాడీ ఏ విధంగా ఉంటుందో ఆయా పార్టీ నాయకుల్లో ఉత్కంఠ రేపుతుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పొత్తులు జిత్తులు ఏ విధంగా పనిచేస్తాయో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# జనగామ వార్త



## నాణ్యమైన విద్యుత్‌కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

*జనగామ టౌన్, డిసెంబరు 5 ప్రభాతవార్త :*

కలెక్టరేట్ సబ్‌స్టేషన్‌లో అదనపు 5ఎంవీఎ పవర్ ట్రాన్స్ఫర్మర్‌ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. జనగామ పట్టణంలోని 2వ





సెక్షన్ పరిధిలోగల కలెక్టరేట్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు 5ఎంవీఎ పవర్ ట్రాన్స్ఫర్మర్‌ని శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. గతంలో కలెక్టరేట్ సబ్‌స్టేషన్ లో ఒకటే 5ఎంవీఎ పవర్ ట్రాన్స్ఫర్మర్ ఉండగా సుమారు 80లక్షల రూపాయలు వ్యయంతో లోడ్ షేరింగ్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించటం కోసం అదనపు పవన్ ట్రాన్స్ఫర్మర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ సంపత్‌రెడ్డి, ఆపరేషన్ డిఇ లక్ష్మీనారాయణరెడ్డి, డిఈ టెక్నికల్ గణేష్, ఏడిఈ వేణుగోపాల్, ఏడిఈ టిఆర్ఇ శ్రీధర్, టౌన్ వన్ ఏఈ సౌమ్య, చంద్రమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే కడియం

*రఘునాథపల్లి, డిసెంబరు 5 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని ఐదు గ్రామాల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రామన్నగూడెం సర్పంచ్ అభ్యర్థి వాకిటి అలివేలు, వెల్ది సర్పంచ్ అభ్యర్థిగా సింగిరెడ్డి సునీత, సోమయ్య కుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ ఈర్య నాయక్, అయ్యవారిగూడెం సర్పంచ్ అభ్యర్థిగా పార్నంది సునీత, పడమటి గూడెం సర్పంచ్ అభ్యర్థిగా ఉడుముల బాల శౌరెడ్డిలను శుక్రవారం ఘనపూర్ నియోజకవర్గకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచుల ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తోటకూరి రమేష్, కొమురవెల్లి దేవస్థానం మెంబర్ గోరిగే రవి నాయకులు చెంచు రమేష్, మాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తుఫానుతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

## -సీఎం పర్యటనలో

## అక్రమ అరెస్టులు అన్యాయం

నర్సంపేట,డిసెంబర్ 5, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పేరుతో 1000 కోట్ల రూపాయల శంకుస్థాపనలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయి ఉన్నా రైతులకు పరిహారం గత యాసంగి బోనస్ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రశ్నించారు. శుక్రవారం నర్సంపేట ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ త్యాగాలకు ఆదర్శాలకు రాజకీయ విలువలకు దిక్సూచిగా నిలిచి ఐదుసార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రజల పక్షాన గొంతు విప్పి అసెంబ్లీ టైగర్ గా పేరుగాంచిన అమరజీవి మద్దికాయల ఓంకార్ పేరును విస్మరించి కేవలం ప్రచార ఆర్బాటం, శంకుస్థాపనల పేరుతో రాజకీయ ప్రచారం కోసం సీఎం రేవంత్ రెడ్డి తాపత్రయపడుతున్నట్లు కనపడుతున్నది తప్ప చిత్తశుద్ధితో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు లేదని రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గం ఎంతో చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగినదని ఈ క్రమంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా వెనుకబడి పోతున్నదని అకాల వర్షాలు మొంత తుఫాను యూరియా కొరకతో పంటల దిగుబడి తగ్గి రైతాంగం తీవ్రమైన ఆర్థిక సంక్షేమంలో కొట్టుమిట్టాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయల పరిహారం ఇస్తామని ప్రకటించి నేటికీ ఇవ్వలేదని గత యాసంగి సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ డబ్బులు రాలేదని ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని పోడు రైతులకు హక్కుపత్రాలు,నిలువ నీడ కోసం ప్రభుత్వ భూములో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు గత రెండేళ్లలో ఒక్కరికి ఇవ్వలేదని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్న వాటి గురించి మాట్లాడకుండా పరిష్కారం చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రూపాయలు శంకుస్థాపనలు చేసినప్పటికీ రైతులకు కూలీలకు కార్మికులకు మహిళలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అలాగే రాజకీయ విలువలకు త్యాగాలకు ఆదర్శాలకు నిలువెత్తు నిదర్శనమైన మహానేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవిత ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా వారి స్మృతులను ఏర్పాటు చేయాలని అందులో భాగంగా నర్సంపేట మెడికల్ కాలేజీకి, నర్సంపేట స్టేడియంకు,నర్సంపేట నుంచి వరంగల్ రోడ్డుకు కామ్రేడ్ ఓంకార్ గారి పేరుతో నామకరణం చేయాలని అలాగే ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు సిగ్గుచేటు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ప్రజా సమస్యలను విన్నవించడానికి అవకాశం కల్పించకుండా ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, వంగల రాగసుద, జిల్లా నాయకులు కేశెట్టి సదానందం, కర్నె సాంబయ్య, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# నెలాఖరుకల్ల అన్ని గురుకులాల సమయసారిని మార్పుకు కృషి

## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

నర్సంపేట,డిసెంబర్ 5,ప్రభాతవార్త



నర్సంపేటలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి సందర్శించి పాఠశాల వసతులను, మధ్యాహ్న భోజన నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షించి ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. మైనారిటీ గురుకుల పాఠశాల పనివేళలా మార్పుకు ఎమ్మెల్సీ కృషి చేసినందువలన పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసి,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి మాట్లాడుతూ ఈ నెలాఖరుకల్లా అన్ని గురుకుల పాఠశాలల సమయసారిని మార్పుకు ఆదేశాలు వచ్చేలా కృషి చేస్తానని, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు మంజూరు, హెల్త్ కార్డుల మంజూరి చేసేలా కృషి చేస్తానని తెలియజేశారు. గత ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి విజయం సాధించడంలో కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇదునూరి రవీందర్ రెడ్డి, నక్కిరెడ్డి మహేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతిరెడ్డి, పలిత శ్రీహరి, వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శాన ఉమామహేశ్వర్, పాత శ్యాంప్రసాద్ నర్సంపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొడెం సాంబయ్య, శీలం మల్లయ్య, మండల కార్యదర్శి ఓదెల సురేందర్, అమ్మ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట,డిసెంబర్ 5,ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం టిఆర్ఎస్ లో చేరారు.ఈ మేరకు మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్,మండల పార్టీ అధ్యక్షుడు బాలినేని వెంకన్నలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో జల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బోడ వీరభద్రు ఏకాంబరం బోడ బిక్షం జూమ్లాల్ తదితరులు ఉన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో యాట సుధాకర్, కొర్ర మోహన్, రొట్టె జంపయ్య, రామ్ ధన్ రాజు, జాతరు జూమ్‌లాల్, రవి, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటకు బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

దుగ్గొండి,డిసెంబర్ 5,ప్రభాతవార్త

నర్సంపేటలో జరుగు కాంగ్రెస్ బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు.శుక్రవారం మండల కేంద్రం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు 30బస్సులు,ఆటోలలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రల్ల బాబు, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, రొట్టె రమేష్, ద్యాగం శివాజీ, శోభన్‌బాబు, వెంకటేశ్వర్లు, దంజ్య నాయక్, గిన్నె స్వామి, భాస్కర్, బాలయ్య, ఇంద్రిదేవ్, రవివర్మ, రాజేశ్వర్‌రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి

## -ప్రజాసేవకై ముందుకు వచ్చి

## -ప్రోత్సహిస్తున్న భర్త కృష్ణ చైతన్యరెడ్డి

## -సర్పంచ్ బరిలో కంది శ్వేత

చెన్నారావుపేట,డిసెంబర్ 5,ప్రభాతవార్త



విదేశాల్లో ఉన్నత చదువులు చేస్తున్న విలువైన సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో విద్యావంతురాలు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన సంఘటన మండల కేంద్రం చెన్నారావు పేటలో నెలకొంది.చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కంది కృష్ణ చైతన్యరెడ్డిది ముందు నుండి రాజకీయ కుటుంబం దీనికి తోడు కృష్ణ చైతన్య తొలిత ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ కోవిడ్ మహమ్మారి కష్ట కాలంలో అండగా నిలిచి చెన్నారావుపేటతో పాటు సమీపంలోని తండాలు పల్లెల్లో ఎంతోమందికి చేయూత నందించారు.గ్రామీణ టిఆర్ఎస్ పార్టీలో చేరి యువ నాయకుడిగా మండల అధికార ప్రతినిధి స్థాయికి చేరుకున్నారు.ఈ క్రమంలో స్థానిక ఎన్నికల్లో చెన్నారావుపేట సర్పంచి స్థానం జనరల్ మహిళకు రిజర్వు అయింది.దీంతో కుటుంబ సభ్యులు స్నేహితులు కార్యకర్తల అందించిన ప్రోత్సాహం సహకారంతో కృష్ణ చైతన్య తన భార్య శ్వేతను బరిలో నిలిపారు.బిఆర్ఎస్ పార్టీ బలపరచగా శుక్రవారం భర్తతో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఇన్ని రోజులు మమ్మల్ని,మా కుటుంబాన్ని ఆదరించారు.నాపై నమ్మకంతో నన్ను గెలిపిస్తే,ప్రజాసేవకై,గ్రామాభివృద్ధికై ఎల్లప్పుడూ ముందుండి పనిచేసి చూపిస్తాను అని హామీ ఇచ్చారు.

# పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదు

దుగ్గొండి,డిసెంబర్ 5,ప్రభాతవార్త



పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని ఎంసిపిఐయు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు అన్నారు.శుక్రవారం నర్సంపేటకు రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా ముందస్తుగా స్థానిక పోలీసులు ఎంపిసిపియు మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్,డివిజన్ కమిటీ సభ్యులు బుడిమే సురేందర్‌ను అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీమీద వదిలి పెట్టారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## -బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

## డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

హిందూ దేవతలపై అనుచిత వాఖ్యాలు చేసి మెజారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాక్యాలు చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటాని,హిందూ దేవుళ్లను,ఆచారాలను కించపరిస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగులకు క్రీడలను ప్రారంభించిన జిఎం

భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త



సింగరేణి వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను స్థానిక భూపాలపల్లి ఏరియాలోని కృష్ణ కాలనీ మిని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకలకు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లల ఆటల పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులైన పిల్లలతో గడపటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమం దివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహాన్ని నింపడానికి, వారిలో ప్రతిభ పాటవాలు మెరుగు పర్చేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఆటల పోటీల ద్వారా వారిలో ఆత్మస్థైర్యం నింపినవాళ్ళమవుతామన్నారు. వారిని మన సమాజంలో ఒకరిగా భావించేందుకు దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయబడిందన్నారు. మానసిక దివ్యాంగుల అభ్యున్నతికి తమవంతు సహాయసహకారం సింగరేణి సంస్థ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎన్. శ్యాంసుందర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ మోటపలకుల రమేశ్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ నాయకులు హుసేన్, హెచ్ఎంఆర్డిఎస్ ప్రిన్సిపల్ రజిత, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పి.శ్రావణ్ కుమార్,స్పోర్ట్స్ సుపర్వైజర్,పర్స శ్రీనివాస్,స్పోర్ట్స్ కోర్డినేటర్ పాక దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్

భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త



నవంబర్ నెలలో తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 8 వ గని ఆవరణలో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు , వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ ప్రధానంగా మాట్లాడి ఉద్యోగులకు క్రమబద్ధ హాజరుపై మార్గదర్శకాలు సూచించారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో యూనియన్ నేతలు శ్రీనివాస్, జగత్‌రావు పాల్గొని ఉద్యోగులను విధుల్లో సమయపాలన పాటించాలని, హాజరు పెంచుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని ప్రోత్సహించారు. అధికారులు మరియు యూనియన్ నేతలు ఉద్యోగు లను పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగుతూ, సంస్థ అభివృద్ధితో పాటు తమ వ్యక్తిగత అభివృద్ధిని కూడా సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## పర్సనల్ మేనేజర్ గా శ్యాంసుందర్

భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి పర్సనల్ మేనేజర్ గా శ్యాంసుందర్ పదవి బాధ్యతలు చేపట్టారు. మందమర్రి ఎవరు ఏరియాలో పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్యాంసుందర్ ను భూపాలపల్లి ఏరియా కు సింగరేణి యాజమాన్యం ఇటీవల బదిలీ చేసింది భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న కావూరి మారుతి బెల్లంపల్లి ఏరియాకు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో శ్యాంసుందర్ కు పోస్టింగ్ ఇచ్చారు. గతంలో భూపాల్ పల్లి ఏరియాలో వెల్ఫేర్ ఆఫీసర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్గా పనిచేసిన శ్యాంసుందర్ తిరిగి భూపాలపల్లి ఏరియాకు పర్సనల్ మేనేజర్ గా బదిలీపై వచ్చారు. భూపాలపల్లి ఏరియాలో పదవి బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్ ను పర్సనల్ విభాగంలో చెందిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది స్వాగతం శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి పిఏగా చిప్పకుర్తి రమేష్

భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్న అట్లూరి లక్ష్మణ్ కు పర్సనల్ అసిస్టెంట్ గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన చిప్పకుర్తి రమేష్ నియామకమయ్యారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని ఏరియా ఆసుపత్రిలో అసిస్టెంట్ సూపర్డెంట్ గా పనిచేస్తున్న రమేష్ ఐఎన్టియుసి భూపాలపల్లి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. కాగా తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్న అల్లూరి లక్ష్మణులకు పీఏగా అలాట్మెంట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం రమేష్ విధుల్లో చేరనున్నారు . తెలంగాణ రాష్ట్ర మంత్రి పిఏగా రమేష్ నియామకం పట్ల ఐఎన్టీయూసీ జయశంకర్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిని గేయ రచయిత చంద్రబోస్

చిట్యాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన కిసాన్ సంఘ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోడెల సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సినీ గేయ రచయిత ,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కనుకుంట్ల రాజేందర్, అప్పల వెంకటరమణ, ఆది రఘు, మృతుడి కుటుంబ సభ్యులు కోడెల సురేందర్, శశిధర్, సుభాష్ చంద్ర, బంధువులు కోడెల సదానందం, రవీందర్, శ్రీనివాస్, అశోక్, కోడెల భద్రయ్య ఉన్నారు.

## అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టివిద్య,**

**భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం**

**ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణం**

ఖమ్మం డిసెంబర్ 05, ప్రభాత వార్త:



అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక అంధుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహారీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, ఆర్కిటెక్చర్ ఆకృతిని విషయ నిర్ధారణతో మానిటర్ చేశారు. తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ పార్క్, సదుపాయాల నమూనా మ్యాప్‌లు, డిజైన్ ఫోటోలను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితత్వంలో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..అంధుల విద్యా అవకాశం దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ, పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల అంతటా టాక్టైల్ పాత్‌లు, గైడింగ్ రైలింగ్స్, రఫ్‌సర్ఫేస్ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ లాంటి ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన నైపుణ్యం, కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు వినియోగించాలన్నారు.అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరురామయ్యపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష యమన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్స్ ను ఐదు నిమిషాల్లో తిరిగి అప్పగింత

మహాదేవపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కాటారం గ్రామానికి చెందిన సోదరి అంకుల్ అనునతడు మొబైల్ ఫోన్ ను మహదేవపూర్ బస్టాండ్ లో పోగొట్టుకున్నా డు. దీనితో మహాదేవపూర్ పోలీసులను ఆశ్రయించగా వెంటనే అట్టి మొబైల్ ను మహదేవపూర్ పోలీస్ వారు ఐదు నిమిషాల్లో, మొబైల్ కనుగొని, అట్టి మొబైల్ ను బాధితునికి అప్పగించినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.



## మరొక్క చాన్స్ ఇవ్వండి

### -మరింత అభివృద్ధి చేసి చూపిస్తా

### -మాజీ సర్పంచ్ ధనసరి కోటమ్మ

బయ్యారం,డిసెంబర్5,ప్రభాతవార్త:



మరొక్కచాన్స్ ఇవ్వండి అధికారంలోకి వచ్చాక బయ్యారం మండలకేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ బీజేపీ పార్టీ బలపర్చిన స్వంతంత్ర్య సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి బరిలో నిలిచి శుక్రవారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీని అనిన రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. గతంలో నేను చేసిన పనులు ఇంకుడు గుంతలు కావోచ్చు, సీసీ రోడ్లు కావోచ్చు, గ్రామానికి రావాల్సి న నిధులను అన్ని విధాలుగా గ్రామ ప్రయోజనం కోసం ఉపయోగించానని తెలిపారు. అదే పని తత్వంతో మరొక్కసారి మీ ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోటమ్మ గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, మంగమ్మ, కనకయ్య, జై, క్రాంతి, రామారావు, నరేష్, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల రైల్వే స్టేషన్‌లో శాతావాహన నిలుపుదల చేయాలి

గార్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:



సికింద్రాబాద్ నుండి విజయవాడ వరకు ఏజేన్సీ కలిగిన గార్ల రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌ను బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటి లీడర్ వద్దిరాజు రవిచంద్ర కోరారు. శుక్రవారం సబందిత వినతిపత్రాన్ని కేంద్ర రైల్వేమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార్లలో శాతావాహన, ఇంటర్‌సీటి రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కాజీపేట, విజయవాడ ప్యాసింజర్ రైలు తిరుపతి వరకు పొడగించి తిరుపతి వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. భద్రాచలం రోడ్ నుండి సికింద్రాబాద్‌కు ఉదయం సమయంలో మరో రైలును మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రిని తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారన్నారు. ఈ మేరకు గార్ల రైల్వేస్టేషన్ సమస్యలపై రైల్వేమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వద్దిరాజు రవిచంద్రను గార్ల మండలవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల నియమావళిని అనుసరించాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్5,ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని అనుసరించాలని డిఎస్పి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం మండలంలో పర్యటించి వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, పెట్రోలింగ్ పార్టీల ద్వారా అన్ని గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సర్వయ్య, తహశీల్దారు రాజేశ్వర్, ఎస్సైలు సతీష్, దీపిక, రవికిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్5,ప్రభాతవార్త:



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల బకాయిలను తక్షణమే చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20నెలలుగా పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు, ఉపాద్యాయులకు చెల్లించాల్సి న బకాయిలను ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఆర్ధికపరమైన ఇబ్బందులతో ఇప్పటి వరకు 28మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం నెలకు 15 నుండి20కోట్లు అప్పులు తీసుకొచ్చి అభివృద్ధి పేరుతో ఖర్చుచేస్తుందని, ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే భవిష్యత్తులో ఏం జరుగుతుందో వారే గమనించుకోవాలన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ మీ సమస్యపై నాకు పూర్తి అవగాహన ఉందని త్వరలో జరుగబోయే శాసనమండలి సమావేశాల్లో చర్చించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్‌నాయక్, గోవర్ధన్, మురళీధరస్వామి, యోగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, ఇమామ్, కొలా దర్గయ్య, రమేష్‌బాబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 10న వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలంపాట

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వరంగల్ డిప్యూటి కమిషనర్ అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్‌ల ఆదేశాల మేరకు ఈ నెల 10న ఉదయం 11గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనాల వివరాలు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్నాయన్నారు. వేలంపాటకు ఈ నెల 5నుండి ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని వాహనం తీసుకున్న వారు అదే రోజు మొత్తం డబ్బులు జిఎస్టితో కలిపి చెల్లించాలన్నారు.

## గిరిజన విద్యాభివృద్ధి ప్రధాత హతిరాంనాయక్

మహబూబాబాద్ టౌన్,నవంబర్5,ప్రభాతవార్త:



గిరిజన విద్యాభివృద్ధి ప్రధాత హతిరాంనాయక్ అని వారి కుమారుడు సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. శుక్రవారం హత్తిరాం 11వ వర్ధంతి సందర్భంగా పత్తిపాక ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు పలుకలు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ ప్రాంతంలో అనేకమందికి విద్యను అందించి బలహీన వర్గాలకు సేవలందిస్తూ, వారి ఆశయ సాధనకై అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేఖరులు ముకేష్, మనోహర్‌చౌహన్‌లు ఉన్నారు.

## ఉద్యాన పంటల సాగు లాభదాయకం

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెబర్5,ప్రభాతవార్త:



ఉద్యాన పంటల సాగు అత్యంత లాభదాయకమని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. శుక్రవారం మహబూ బాబాద్, డోర్నకల్, కురవి, సీరోలు, నెల్లికుదురు, తొర్రూరు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పూత దశలో మామిడితోటలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పండ్ల తోటలో అంతర పంటలుగా కూరగాయాల సాగు, మామిడి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులతో పాటు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన

బయ్యారం,డిసెంబర్5,ప్రభాతవార్త:



ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలంలోని రైతువేధిలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మట్టి సంరక్షణ ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యవంతమైన మట్టి ఉన్నప్పుడే స్థిరమైన వ్యవసాయం, అధిక దిగుబడులు, పర్యావరణ సమతూల్యత సాద్యమైన రైతులకు తెలిపారు. మృత్తిక క్షీణత నివారణ, నేల సారాన్ని పెంపొందించడ, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేపట్టడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు, అధికారులు కలసి మృత్తికా సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్ తరాల కోసం నేలను రక్షించుకోవడం, నేల స్వాస్థ్యాన్ని కాపాడే పద్దతుల్లో వ్యవసాయం కొనసాగించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. చివరగా రైతులు మట్టి పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని, సేంద్రీయ పదార్ధాల పెంపు, మృత్తికా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అధికారులు సూచించారు.

## 108 అంబులెన్స్‌లో పరికరాలపై అవగాహన

బయ్యారం,డిసెంబర్5,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని జీవీకేఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కేజీబీవి పాఠశాలలోని నర్సింగ్ విద్యార్థులకు 108అంబులెన్స్ పరికరాలపై 108సిబ్బంది ఈఎంటి వేమిశెట్టి నరేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండెపోటు వచ్చినప్పుడు తక్షణ సహాయం ఎలా చేయాలో విద్యార్థులకు వివరించారు. సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే పద్ధతుల గురించి అవగాహన పెంచుకున్నారు. విద్యార్థులు, జిల్లా కోఆర్డినేటర్ బత్తిని మహేష్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, సిబ్బందిని అభినందించారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పి

గార్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ డిఎస్పి ఎన్.తిరుపతిరావు గార్ల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. డిఎస్పి వెంట సిఐ రవికుమార్, ఎస్సై సాయికుమార్, ఏఎస్సై వెంకట్‌రెడ్డిలు ఉన్నారు.



## హుజురాబాద్ ఎంఈఓ పై విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

అధికారం అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా ప్రవర్తిస్తున్న హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ పై హైదరాబాద్ లోని విద్యాశాఖ డైరెక్టర్, కమీషనర్లకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంఈఓ శ్రీనివాస్, టీచర్ గోపాల్ రెడ్డి లపై వరుసగా విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు, కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంలో అధికారుల స్పందన లేకపోతే కోర్టుకు, ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్తానని, అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాన్ని, లోకాయుక్తను ఆశ్రయిస్తానని తెలిపారు.



## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

### -- చదువులో వెనుకబాటుతో మనస్తాపం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన కొక్కొండ అభినయ్ నందన్ (19) తండ్రి రమేష్, విషాదకరంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వడ్రంగి కులానికి చెందిన అభినయ్ నందన్, హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అభినయ్ తన ఇంటి బాత్ రూమ్ లో ఉరి వేసుకున్నాడు. కొడుకును గమనించిన తండ్రి కొక్కొండ రమేష్ వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అభినయ్ మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

మృతుడు అభినయ్ నందన్ చదువులో వెనుకబడినానని, మానసికంగా కృంగిపోయి ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తండ్రి కొక్కొండ రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సాయి ఈశ్వర చారి మృతికి నివాళులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వర చారి మృతికి ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక, బిసి సంఘాల, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా బిసిలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగంలో వెనుకబడిపోయారని, అగ్రవర్ణాల మోసానికి బలైపోయారని అన్నారు. చైతన్యవంతులైన బిసిలు తమ రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం చేస్తున్నారని, ఇందులో భాగంగా 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వర చారి మరణాన్ని బిసిలు, బహుజనులు మరచిపోరని అన్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగా బిసిలు బహుజనులతో కలిసి ఐక్య పోరాటం సాగించి అధికార పార్టీతో రిజర్వేషన్లను ఒప్పించే విధంగా, సాధించే విధంగా చర్యలకు సిద్ధం కావాలన్నారు. ఇప్పటికైనా పాలకులు బిసిల రిజర్వేషన్లపై నాన్చివేత ధోరణి విడనాడి రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరొక బిసి బిడ్డ మృతి చెందక ముందే పాలకులు కళ్ళు తెరవాలని అన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం సాయి ఈశ్వర చారి మృతి వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ రాష్ట్ర నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు, ప్రజాస్వామిక బిసి ఉద్యమ వేదిక కన్వీనర్ రవీందర్, భీమోజు సదానందం, బిసి నాయకులు పులి జగన్నాథం, కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఆలేటి రవీందర్, వేల్పుల రత్నం, బిఎస్పీ నాయకులు పల్లె ప్రశాంత్ గౌడ్, ఎర్రబోజు నారాయణ, చిలకమారి శ్రీనివాస్, కాసనగొట్టు కిరణ్, వేల్పుల ప్రభాకర్, కెఆర్ బిక్షపతి, రఘుపతి, జన్నయ్య, ప్రకాష్, సదానందం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పురుగుల మందు త్రాగి వృద్ధ దంపతుల మృతి...

### -- గ్రామంలో నెలకొన్న విషాధాంతం...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి కొమురా రెడ్డి(85), చిలకమ్మ (80) దంపతులు తమ ఇంట్లోనే శుక్రవారం పురుగుల మందు మృతి చెందారు. పోలీసులు , కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొమురా రెడ్డి, చిలకమ్మ లకు నలుగురు కూతుర్లు, ఒక కొడుకు సంతానం కలిగి ఉన్నారు. కొడుకు మల్లారెడ్డి సంరక్షణలోనే వృద్ధులకు పోషణ కొనసాగుతుంది. కానీ కొమురా రెడ్డి గత కొంత కాలంగా పక్షపాతంతో బాధపడుతూ మంచానికి పరిమితం కావడంతో భార్య సపర్యలు చేస్తుండేది. ఇంట్లో కొడుకు, కోడలు వ్యవసాయ పనులకు వెళ్ళిన సమయంలో జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు త్రాగి మృతి చెందినట్లు మృతుల కుమార్తె కొత్తిరెడ్డి సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.







**సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏసిపి...**

వృద్ధ దంపతుల మృతి అనుమానస్పదమేనని గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకొన్న హుజురాబాద్ ఏసిపి మాధవి, రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు సంఘటన స్థలాన్నీ సందర్శించి, కొడుకు, కోడలుతో విచారించారు. వారి మృత దేహాల పక్కన గడ్డి మందు డబ్బా దొరకడంతో పురుగుల మందు తాగి మృతి చెందారని, వారు నిర్ధారించి పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## చివరి రోజు సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ లు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో శుక్రవారం రాత్రి 129 సర్పంచుల నామినేషన్లు, 481 వార్డ్ సభ్యుల నామినేషన్ ల సమాచారం నామినేషన్ కేంద్రాల నుండి అందిందని ఎంపిడిఓ తెలిపారు. ఇంకా కేంద్రాల నుండి రావాల్సింది ఉందని తెలిపారు.




# తొర్రూరు వార్త


## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేస్తుంది... ప్రణవ్

### -- జిల్లా డీసిసి అధ్యక్షుడిగా చొప్పదండి ఎమ్మెల్యే

### సత్యం ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమైన పునాదనీ, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపును ఇచ్చి పెద్దపీట వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో నూతనంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుగా



ఎన్నికైన చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ప్రమాణస్వీకార కార్యక్రమం కార్యకర్తల కోలాహలల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, నగర అధ్యక్షుడు అంజన్ కుమార్, బిసి, ఎస్సి, ఎస్టి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత ఇస్తుందని, గతంలో పని చేసిన డీసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ బాగా పని చేశారని, రాబోయే రోజుల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి పదవులు ఇవ్వాలని కోరారు. నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని, మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామని అన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి.

### ఖని అదనపు జిల్లా జడ్జి డాక్టర్ టీ. శ్రీనివాసరావు.

### రాజీ మార్గమే శ్రేయస్కరం...

### ఈనెల 21న జాతీయ లోక్ అదాలత్.........

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కక్షి దారులు తమ వివాదాలను వేగవంతంగా, తక్కువ వ్యయంతో పరిష్కరించుకునే ఉత్తమ వేదికగా నిలిచే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ. శ్రీనివాసరావు సూచించారు. ఈ నెల 13న జరగాల్సిన లోక్ అదాలత్‌ను 21వ తేదీకి మార్చినట్లు ఆయన తెలిపారు.శ్రీనివాసరావు మాట్లాడుతూ!!లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకున్న కేసులకు అప్పీల్‌కు అవకాశముండదు. దీంతో కక్షి దారుల సమయం, ఖర్చు గణనీయంగా ఆదా అవుతుంది" అని వెల్లడిం చారు.జాతీయ లోక్ అదాలత్‌లో క్రింది కేసులపై రాజీ చర్చలు జరగనున్నట్లు వివరించారు..క్రిమినల్ మైనర్ కేసులు,సివిల్ దావాలు,చెక్ బౌన్స్ కేసులు,మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ కేసులు,గృహ హింస కేసులు,వరకట్న వేధింపుల కేసులుపరిష్కరించుకోవచ్చని తెలిపారుఖని సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు తమ పెండింగ్ కేసులను ఈ అవకాశంతో పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వలస కూలీల పిల్లలను గుర్తించండి

## ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

జిల్లావ్యాప్తంగా వలస కూలీలు, కార్మికుల పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులు, ఇటుక బట్టీలు, పరిశ్రమల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సాధా రణంగా వలస కూలీలు ఎక్కువగా పనిచేసే చోటే వర్క్ సైట్ స్కూళ్లు ప్రారంభిస్తారని తెలిపారు. కానీ పిల్లలకు పాఠశాల వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో వారి కుటుంబాలకు సమీపంగా ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక త ం ర గ తి ల శో బోధిన్తున్నాముమన్నారు. ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఈ బడిలో చేర్పించాలని ఆదేశించారు. వారికి పోషకాహారం, దుస్తులు, పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యజమానులు వారి సాయంగా పిల్లలకి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. గత ఏడాది సుమారు 500 మంది వలస కూలీల పిల్లలను పాఠశాలల్లో చేర్పించి విద్య అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది మరింత శ్రద్ధతో ప్రత్యేక పాఠశాలలపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రత్యేక పాఠశాలల్లో చేరిన వలస కార్మికుల పిల్లలకి ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. భవిష్యత్తులో వారికి చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఎక్కడికి వెళ్ళినా చదువుకునే ఉత్సాహం ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను కూడా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ఇప్పటికే 185 మంది పిల్లలను గుర్తించినట్లు విద్యాధికారులు తెలిపారు.

**పదవతరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలి:**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పదవ తరగతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్ లను



పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. మండల విద్యాధికారులు వారానికి రెండు సార్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని ఆదేశించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 20 మంది పిల్లల నమోదు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని వాటిని విధిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. స్నేహిత ఫిర్యాదుల పెట్టెలను ప్రతి పాఠశాలలో తప్పక నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక దంత వైద్య క్యాంపులుక్యాంపుల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. అందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి దంత వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపు ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు చేయాలన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరికీ దశలవారీగా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స అందజేయాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ, చికిత్స కోసం అవసరమైన దంత వైద్య సిబ్బందిని జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిప్యూటేషన్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దంత వైద్యులు అందించిన సేవల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. సమావేశంలో ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.



## ఇసుక లారీలను అడ్డుకున్న మహిళలు....

### దుమ్ము దుళితో ప్రజలు రోగాల పాలు....

### అన్నారంలో నిరసన..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఇసుక లారీలను గ్రామ మహిళలు శుక్రవారం అడ్డుకున్నారు. అన్నారం గ్రామంలో నుండి వందలాది ఇసుక లారీలు ప్రతిరోజు రవాణా తో దుమ్ము ధూళి తో ప్రజలు శ్వాస కోశ వ్యాధితో ప్రజలు రోగాల పాలవుతున్నారని, ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మీ లాభం కోసం ప్రజల ప్రాణాలు తీస్తారా అంటూ మహిళలు అగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎస్సై స్వాతి అన్నారం గ్రామానికి చేరుకుని గ్రామ మహిళలతో మాట్లాడి, సమస్య పరిష్కారం కోసం ప్రతిరోజు రోడ్డుపై నీటిని చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు నిరసనను విరమించారు. ఇసుక లారీలను మహిళలు అడ్డుకోవడంతో వాహనాలు అరగంట పాటు విడిచిపోయాయి.




# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఏ రూపంలోనైనాలంచం లంచమే...

### డీఎస్పీ విజయ్ కుమార్

*కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:*

పనులు చేయడానికి, లేదా చేయించుకోవడానికి ఎలా ఇచ్చినా,ఏ రూపంలో ఇచ్చినా లంచం లంచమే అని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ అన్నారు.... డిసెంబర్ 3 నుండి 9 వరకు జరుగనన్న ఏసీబీ వారోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ ఏసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. 1064 నెంబర్ అనేది ఏసీబీ అధికారులకు లంచం గురించిన సమాచారం అందించేందుకు ఉద్దేశించబడిందన్నారు.. ఉద్యోగులైవరైనా లంచం అడిగితే ఫోన్ చేసి సంచారం అందించాలని కోరారు...ఉమ్మడి జిల్లా ఏసీబీ తనిఖీల్లో తెలంగాణలో మొదటి స్థానంలో ఉందని చెప్పారు. బాధితులు ఇదే విధంగా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు...



## వెల్దిలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో శుక్రవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లోని దివ్యాంగుల ఉపాధ్యాయులు ఎం. శంకరమ్మ, రికార్డ్ అసిస్టెంట్ సుదర్శన



చారి కి పాఠశాల హెచ్ఎం రాపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం రా పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులను ఎవరు కూడా చిన్న చూపు చూడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, మజార్, వీణ, శశికళ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రఘురాం శర్మ, హరి ప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి.

### ఎల్ ఎం డి ఎస్ఐ కదిరి శ్రీకాంత్.

*తిమ్మాపూర్, ప్రభాతవార్త :*

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎల్ ఎం డి ఎస్ ఐ కదిరి శ్రీకాంత్ సూచించారు. ఆయన శుక్రవారం తిమ్మాపూర్, పోరండ్ల గ్రామాలోని ప్రజలతో ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల నియామాల పై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యం లో ఎన్నికల్లో పోటీచేసే హక్కు రాజ్యాంగబ్ధద్ధగా కల్పించబడిందని తెలిపారు. ఎవరైనా ఓటర్లను, పోటీచేసే అభ్యర్థులను బయపెట్టడం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు వివాదాలకు దురాంగా ఉండాలన్నారు. పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు అందాకా రమవుతుందన్నారు.కార్యక్రమంలో లో ఎస్ ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికలు నిష్పాక్షికంగా జరగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఓటరు లిస్ట్‌లో ఉన్నవారు మాత్రమే ఓటు వేసేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మొదటివిడత పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా స్టేజ్ 2 ఆర్వోలకు శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణమీద శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ టెండర్ ఓటు రాకుండా ఓటరు వచ్చినప్పుడు వారి ఓటర్ గుర్తింపు కార్డును నిషితంగా పరిశీలించి ఓటరు జాబితాతో సరి పోల్చుకున్నాకనే తదుపరి ప్రక్రియకి అనుమతించాలన్నారు. ఎజెంట్ల ఆమోదం పొందిన తర్వాతనే ఓటింగ్ ప్రక్రియని కొనసాగించాలన్నారు. ఎన్నికల విధిలోఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను పంపించాలాన్నారు. పోలింగ్‌కి రెండురోజుల ముందే పోస్టల్ బ్యాలట్‌ని వినియోగించడానికి అవకాశం కల్పించామాన్నారు. సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలట్ ఫిసిలిటెయేషన్ కేంద్రంను ఏర్పాటు చేశామని ఓటరుగా నమోదు అయిన మండలంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత మండలాల ఎంపీడీఓని సంప్రదించలన్నారు. పోలింగ్ స్టేషన్లను 100శాతం తనిఖీ చేయలన్నారు. సంబంధిత ఎంపిడిఓ సహాయ జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో గ్రామ పంచాయతీకి కేటాయించిన పోలింగ్ సిబ్బందికి శిక్షణను నిర్వహించాలాన్నారు. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, సాఫీగా ఎన్నికలు జరిగేలా చూడలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల రోజువారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేసి వారు ఖర్చు వివరాలు సమర్పించడంలో విఫలమైనట్లయితే, వారికి నోటీసులను జారీ చేయలన్నారు. మండలస్థాయి పంపిణీకేంద్రం నుండి గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవులకు ఎన్నిక నిర్వహణకు అవసరమైన పూర్తి పోలింగ్ సామాగ్రిని స్వీకరించి, సంబంధిత ప్రిసైడింగు అధికారికి అందించాలాన్నారు. ఓటర్లకు ఫోటో ఓటరు స్లిప్పులను జారీ చేయలన్నారు. పోలింగ్‌ను సమర్ధవంతంగా పర్యవేక్షించి ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారికి నివేదికలను సరిగ్గా పంపించాలాన్నారు. ఓట్లను లెక్కించడం, సంబంధిత ఎంపిడిఓ సహాయంతో అధికారిక ఎన్నికల ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లోని ఎలక్షన్ ప్రోసెస్ మాడ్యూల్ నందు అప్ లోడ్ చేయలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఎన్నికల ధృవపత్రాలను జారీ చేయడం, వినియోగించిన, వినియోగించని బ్యాలెట్ పేపర్లతో కూడిన సీలు చేసినటువంటి కవర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర స్టేషనరీని అప్పగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, జడ్పీ సీఈఓ మాధురిషా, డిఆర్డీఓ వసంత, మాస్టర్ ట్రైనర్‌లు మెరుగు రామరాజు నరసింహమూర్తి, సురేందర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పిన సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స ల్‌టొప్పో, కె. అనిల్‌కుమార్‌లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ముందుకు సాగడం జరుగుతుందని ప్రతిది పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రవాణా పోస్టల్ బ్యాలెట్ తదితర ఎన్నికలకు సంబందించిన ప్రతి పనిని పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సభ సక్సెస్‌తో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ప్రజాపాలన సందర్భంగా శుక్రవారం నర్సంపేటలో నిర్వహించిన ముఖ్యమంత్రి సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యాటన ఖరారు అయినప్పటినుంచి స్థానిక నాయకులు సభ ఏర్పాట్ల గురించి ఎంతో శ్రమించారు. ప్రభుత్వం ఏర్పడి 2సంవత్సరాల అనంతరం మొదటిసారిగా నర్సంపేటకు ముఖ్యమంత్రి వస్తున్నాడనే ఉత్సహంతో సభ నిర్వహణ కోసం స్థలం ఏర్పాటుతో పాటు హెలిప్యాడ్, డయాస్ నిర్మాణం ప్రజలకు కూర్చోవడానికి కుర్చీల ఏర్పాటు అదేవిధంగా భారీకేట్ల నిర్మాణం ఎంతో చక్కగా చేశారు. ఇది అంతా ఒక్క ఎత్తు అయితే జనాల తరలింపులో అనుకున్న దానికంటే ఎక్కువనే రావడంతో విజయవంతం అయ్యారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ స్థాయి నాయకులతో పాటు పట్టణ నాయకులు, మండల నాయకులు సమిష్టి కృషి చేశారు. ముఖ్యమంత్రితో మాధవరెడ్డికి రెండెళ్ల దూరం బహిరంగ సభతో దగ్గర కావడం, రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.1000కోట్ల నిధులు ఇవ్వడంతో నాయకుల్లో ఆనందోత్సహాలు వెల్లువిరిస్తున్నాయి. ఈ సభతో ఎమ్మెల్యే మాధవరెడ్డి భవిష్యత్తుకు తిరుగు లేదని ప్రజలతో పాటు నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు కలలుకని వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**



విద్యార్థులు కలలు కనాలి, వాటి సాకారానికి నిరంతరం కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు మీ నుండి రావాలని ఆకాంక్షి ంచారు. ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని, ప్రకృతిని, పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని విద్యార్థులకు గుర్తుచేశారు. మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జిల్లాలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని, దీనికి అనుగుణంగా డిసెంబరు 5, 6 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు , 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను , సైంటిఫిక్ యాటిట్యూడ్ ను పెంపొందించడానికి, భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించుటకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లు పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1345 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు యొక్క సమావేశంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ ఈనెల ఏడో తారీఖు నాడు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు వస్తున్న సందర్భంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని రెగ్యులరేషన్ ఆలస్యం అయితే తక్షణమే యుజిసి ఏడో వేతన ఒప్పందం ప్రకారం పే స్కేల్ బేసిక్ ప్లస్ డిఎ ప్లస్ హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామెర బిక్షపతి, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ సతీష్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

